Reg. No. M. 3152.

జమీన్ రైతు

"ZAMIN RYOT"

A Telugu Weekly Voice of Ryots & Zamin Ryots

ప్రతి శుక్రవారము ప్రకటింపబడును

సంపుటం 4 సంచిక 29 | నెల్లూరు -27-935 -శుక్రవారము. | సం॥ చందా 4-0-0.

వ్యాఖ్యలు: విమర్శలు.

కాంగ్రెసు: విదేశ ప్రచారము:

ఈ కాలంలో విదేశాలతోగానీ, అంతర్జాతీయ సంబంధంలేకుండా జీవించడం దుర్లభం, వ్యాపార సంబంధాలుగాని, విజ్ఞాన ప్రచారముగాని, సాంఘిక సాంప్రదాయాలుగాని, అంతర్జాతీయా లైవ్యాప్తములగుచూ వున్నవి.

ఇండియా విషయంలో పరిస్థితులింకా దుర్భరాలే. ప్రపంచ నిర్మాణంలో ప్రాముఖ్యస్థానం వహించి, తన ఉనికిచేత నేటి రాజకీయ కట్టడములకు పునాదిగా వ్యాపించే భారతీయుల విషయం ప్రపంచ వ్యవహారాలలో జోక్యం చేసుకొనగోరు మహానీయులు అటు తపిస్తూవున్నారు. ఇండియాను, నిరంతరము తానిపత్యమునందుంచి, నిరంకుశరాజ్యం చలాయించ సంకల్పించినవారు ఇండియాపట్ల అన్యదేశాలలో దుష్ప్రచారముగావించి, ఇండియాపట్ల దురభిప్రాయాలు పెంపొందచేయడం ప్రతిదినము మనము చూచుచునేయున్నాము. దొరతనములవారును, స్వార్థపరులగు వాణిజ్యసంఘాలవారును, మిషనరీ సంఘములవారును, ఇండియాదేశమునుగూర్చి గావించు ప్రచారానికి అడ్డుతగులుటంటే లాభంలేదు.

కాంగ్రెసు మహాసభ మహాత్ముని యాజమాన్యమునకు లేబడిన తర్వాత విదేశ ప్రచారమును ఆపివేయించినాడు, స్వభుజ బలముమీద ఆధారపడడం ఉత్తమపద్ధతియను సూత్రంమీద విదేశ ప్రచారము నిర్లక్ష్యం చేయబడ్డది. ఇంతేగాకుండా విదేశశాఖ కల్గియుండిన రోజుల్లో కాంగ్రెసు నిర్జీవంగా ఉండుటవల్ల ప్రచారమున్నా, ఎవరినీ ఆకర్షించిందిగాదు. నేడు ప్రపంచదృష్టి నాకర్షించగలంత శక్తిని కాంగ్రెసు సంపాదించుట ఒక అనుకూల అవకాశము. శత్రుప్రచారము తీవ్రముగ జరుపబడే యీకాలంలో తాటస్థ్యం విషతుల్యం గాగలదు గనుక రేపు మద్రాసులో జరిగే అ॥భా॥ కాం॥సం॥ సమావేశంలో చమన్ లాలుగారీ విషయం ప్రస్తావన చేయనున్నారని వింటూవున్నాము. వీరి సంకల్పము విజయము బడయుగాక.

* * *

ఋణగ్రస్తులకు సహాయము:

తిరువాన్కూరు:

ఆర్థికపతన ఫలార్థకముగా కైగుపడే బాధలు సర్వతోముఖముగా ప్రజాదృష్టి నరికట్టినవి. భూములధరలు పడిపోవుటయు, ధనమువిలువ తగ్గిపోవుటయు, రైతును విషాదసముద్రలో ముంచివేసింది అందరకూ విదితమే. ఈ విషయ తీవ్రత కొన్ని రాష్ట్రీయ ప్రభుత్వాల దృష్టిలోపడి, తగు చర్యలకొరకు ఆలోచించుచున్నారు. సివిల్ ప్రొసీజరు కోడ్డును సవరించుటకునూ ప్రయత్నాలు జరుగుచూవుండినను, ఈలోపల కోర్టులచర్యలు దుర్భరములగుచున్నవి. శివిలు శాసనమును సవరించులోపల శివిలుకోర్టులు ఋణస్థుల విషయంలో ఔదార్యం కనుపించవలయునని హైకోర్టువారు హుకుములు గావించినారు. ఋణగ్రస్తుని శివిల్ జైలులోనుంచుటకు ఆజ్ఞ కావలయునపుడు ముందు పార్టీకి నోటీసిచ్చి, తర్వాత చర్య పుచ్చుకొనుటకుగూర్చి యోచించవలయును. చెల్లిపనమర్థతలేని ఋణగ్రస్తుని అరెస్టుచేయరాదు. ద్రవ్యము చెల్లించే మనసుగల ఋణస్థునికి ఎన్ని అవకాశములు అవసరమో, కోర్టులన్ని అవకాశము లొసగవలయును ఆస్తుల విక్రయం విషయములో ఋణస్థునకు ఎన్ని అవకాశములు ఒసగ వీలగునో అన్నియును ఇవ్వవలయును.

తాత్కాలిక దుర్భర పరిస్థితులకు అనుకూలముగా నొసగబడిన యీ ఆర్డరులు రైతునకు సహాయకారులుగాగలవు. మద్రాసు దొరతనమువారును రైతాంగమువారి దుర్భర ఋణబాధలను గమనించి వలయు సౌకర్యములను గావించవలసియున్నది. అన్ని ప్రాంతములందును రైతు ఋణములను విముక్తిగావించుటకు వివిధమార్గములను అన్వేషించుచుండగా మదరాసు ప్రభుత్వమువారేల ఇంతవరకు తలపెట్టరైరో? రైతు అభ్యుదయమునుకోరి, జస్టిసువర్గమువారేల తగుచర్యకు పూనరో మద్రాసు హైకోర్టువారైనను, మండల న్యాయస్థానములవారికి తగు సూచనలను గావించి, మార్గము సులభగమ్యము గావింతురుగాక.

* * *

మాతృప్రేమ: స్వాతంత్ర్యేచ్ఛ:

అనాగరిక దేశం అబిసీనియాయని ముసోలినీ దండయాత్రలూనినాడు. ప్రపంచములో వుండే స్వాతంత్ర్యదేశాలన్నింటిలోకి అబిసీనియా పురాతన దేశమనియు, నేటివరకు తనస్వాతంత్ర్యమును విచ్ఛిన్నముగ కాపాడుకొనుచున్నదనియు విస్మృతుడు, అభిప్రాయభేదముండే నాగరికతకన్న, నిష్కల్మషమగు మాతృదేశప్రేమ అబిసీనియా దేశానికికలదన్న ఆనందించవలయును. దేశస్వాతంత్ర్యమునకు నేడు ము... వాటిల్లనున్నదని తెలియగనే, అబిసీనియా ఆబాలగోపాలం ఒక్కటయింది. మగవారంతా కత్తికట్టి రంగానికురుకుతూవుంటే, అబిసీనియా స్త్రీలు గావించే సాహస కృత్యాలలో కొన్ని ఆశ్చర్యము గలుగచేయుచున్నవి. రణరంగములో పురుషులకు వైద్యసహాయము నొసగుటకును, ఆసుపత్రులందు వుటకును, నర్సులపనులు చేయుటకును ముందుకు వచ్చుటయేగాక, దళములను తయారుచేసి రంగానికి తయారగుచున్నారు. అబిసీనియా దొరతనము నేడు స్త్రీసైన్యనిర్వహింపనున్నారు.

భారతవర్షమా! నీనాగరకతకునీవు మాటిమాటికి మురిసికొందువే! అబిసీనియా ఉత్సాహ, త్యాగమును గమనించి తలగంచుకోనవా!

* * *

ఇంత కపట నాటకమేలా!

సందుసాంది ఇటలీసైన్యాన్ని ఆఫ్రికాకు పంపుతూవుంది. లీగు సభ్యత్వం వదలిపెట్టలేదు. ఇటలీ సభ్యుడు చర్యల్లో పాల్గొంటూ నేవున్నాడు. ఇంగ్లాండు నాయకత్వంక్రింద లీగు సభ్యులంతా ఇటలీకి వైరులైనారు ఇటలీని నిర్బంధించడం అవశ్యకర్తవ్యం అంటూవున్నారు. సలహా సంఘసభ్యుల సూచనలు ముసోలినీ తృణప్రాయంగా అవల త్రోసివేసినాడు. గాని, ముందు శాంతియుత వైఖరిలో ఇంకా ఆశవుంది. అంటూరు రాజనీతివేత్తలు ఇటలీచక్రవర్తి జోక్యంపార్థామునకు శాంతిసందేశం పంపినట్లు తోస్తుంది. ఫ్రాన్సు ఇటలీమైత్రిని వదలుకొన నిష్టపడుటలేదని వింటున్నాము. ఎన్నివ్యవహారాలు జరుగుచుండినా, ఇటలీమాత్రం ఇంచుకకూడా సందిగ్ధంలేదు.

ఇక అబిసీనియా విషయంకూడా అదేవిధంగా వుంది. వార్తాపత్రికల రిపోర్టులలో సాధారపడడం నిష్ప్రయోజనమని తెలుస్తుంది. అబిసీనియా చక్రవర్తి అప్రతిమాన మేధావియనడంలో సందేహంలేదు.

ఒకవంక దేశాన్ని సమరానికి తయారుచేస్తువున్నాడు. స్వాతంత్ర్యం ఉత్సాహం, ఉద్రేకం మిన్నుముట్టుతూ వున్నాయి. ముసోలినీమాట అన్న అగ్నికణాలు కక్కుతూవున్నారు, తన స్వాతంత్ర్యానికి భంగము కలిగే ఏలాటి సూచనైన తనకు అంగీకారము కాదంటాడు అబిసీనియా దేశపు చక్రవర్తి యుద్ధపరికరములూ, సైనికబలము, ద్రవ్యము, వీని అంతర్యము ఎవ్వరికీ తెలిసినట్లు లేదు. నేటికీదేశ రాజ్యాంగ చోదకత్వంలో తన పర్చే అపూర్వనైపుణ్యం చూస్తే, తన భావి రాజ్యాంగ చక్రమునకు సుమార్గములునూ ఇంతకు పూర్వమే యోచించియుండడా యని సంశయించవలదా!

* * *

ఐరోపాలో కలవరం—

ఇటలీ అబిసీనియా వ్యవహారాలు దినదినము భయంకరరూపాలు దాలుస్తూవుంటే ఐరోపాలో తూన్న ప్రాంతాలు భయావహంగా వున్నవి. లిథువేనియా జర్మనీలమధ్య మనస్పర్థలు పెరుగుచూవున్నవి. లిథువేనియాలో చేరిన మెమెల్ నందు జర్మన్ ప్రజలు ఎక్కువగా ఉన్నారు. లిథువేనియా దొరతనమువారి మూలంగా వారికి కష్టములు పెరిగిపోతున్నవి. మెమెల్ ప్రజలు వారి దొరతనము వారికిన్ని, జర్మనీ దొరతనము వారు లీగు కౌన్సిలునకును గావించిన విన్నపములు నిరుపయోగములుగ ఏర్పడుచున్నవి. త్వరలో లిథువేనియాలో ఎన్నికలు రానున్నవి. సార్ ప్రదేశములో ఎన్నికలవలెనే అచటను జరుగవచ్చును గాని పరిస్థితులవట లేవు.

హిట్లరు యీ విషయమును ముందుగ గ్రహించి, ఇక ఆలస్యముచేస్తే మెమెలు విషయంలో, పరిస్థితులువిషమరూ సమరాల్పాటేమోనని సూచించినాడు. ఈ గూఢార్థ సందేశము యూరోపులో అప్పుడే సంచలనం కలుగజేస్తుంది.

* * *

సర్ హెన్రీ క్రెయిక్ గారు సత్యమూర్తిగారికి డైలీవర్కరు పత్రిక అసత్యపువ్రాతల విషయంలో ప్రత్యుత్తమిరస్తు ఆంగ్లేయులకు గొప్ప యోగ్యతా పత్రము ప్రసాదించారు. ఇంగ్లీషువారు పత్రికలలో వ్రాసిందంతా నిజమని నమ్మరట. భారతీయులు నమ్మెదరట. పకే బ్రిటీషువార్తా పత్రికలలో అసత్యపువ్రాతలు ప్రతిదినము చూస్తూనేవున్నాముగా ఆంగ్లేయులకు వానిలో నమ్మకంలేకుంటే, పత్రికలేల ప్రకటించును? భారతీయ పత్రికలలో వ్రాస్తే అంతా అసత్యములైన అబద్ధాలవిన్ని, వాటిని లోకులు నమ్ముతారనిన్ని, అందుచేత, పత్రికలను దండిస్తారంట. డైలీవర్కరు అబద్ధాలు ప్రచురించినా భయములేదట. దాన్ని చూచేవారే లేరంట. లేకుంటే, పూనా సేవకుల పత్రిక ఇండియా గవర్నమెంటుల దృష్టి నెట్లా కట్టిందో ప్రథమ ద్వితీయ సంచికలతోనే ఇండియాలో పత్రికలను భరావత్తులలో ఎందుకు ముగిస్తున్నారో, వాని ప్రచారము అంతఎక్కువగా ఉంటుందని కాబోలు.

* * *

కాంగ్రెసు స్వర్ణోత్సవము.

కాంగ్రెసు ప్రతిభను దేశంలో శాశ్వితం చేయడం ప్రతి భారతీయుని ధర్మమైయుండి. రాజకీయ విక్షం పెట్టవలయునంటే కాంగ్రెసు తప్ప మరొక మార్గములేదు. మనకు నేటికాంగ్రెసు విధానములో అభిప్రాయభేదాలున్నా కాలానుసారంగా తమ తమ శక్తి సామర్థ్యాలతో కాంగ్రెసు విధానం మార్చవచ్చును. గనుక ఆబాలగోపాలం యీ స్వర్ణోత్సవాన్ని విజయవంతంచేసే భారం తప్పక వహించాలి.

(9-వ పేజీ తరువాయి.)

జించినందున హెయిలీ సెలాసీ అను బిరుద ముతో రాస్‌టఫారీ అబిస్సీనియా చక్రవర్తి యయ్యెను. ఉన్నతమైన దేహపుష్టి, ఎలిష్టమైన శాయము, నల్లని బవిరగడ్డము, లోతయిన కన్నులలో అతడు భయంకరుడుగా నుండును. అబిస్సీనియా వీలాశాతమున కావిరి గ్రమ్ముకున్న యుద్ధమేఘముల గాంచి అతడొక్కింత భీతిచెందినట్లు కన్పించినను సమయము వచ్చినపుడు తీవ్రసమరము సాగింపక తప్పదు. గత చక్రవర్తియగు మెనెలిక్‌ను అబిస్సీనియాదేశపు బిస్మార్కు అని పిలిచినచో రాస్‌టఫారీ నల్లజాతుల గారిబాల్డీ అని చెప్పవచ్చును.

ఈతని చేతులలోనే అబిస్సీనియా భావిభాగ్యమాధారపడియున్నది. ఈతనివంకనే ఇటలీ ఫేసిస్టు సైన్యములు ఉరుకుటకు సిద్ధపడుచున్నవి. ఈతనిప్రక్కనే నానాజాతిసమితి ప్రపంచశ్రేయమునకై శాంతిభిక్షపెట్టుమని సహకారహస్తము చాచుచున్నది.

నైసర్గిక సంపద.

అబిస్సీనియా నైసర్గికసంపదతో తులతూగుచున్నది. ఆ సామ్రాజ్యములో అంతులేని ఖనిజ సంపదగలదు. కాని చాల సంవత్సరములనుండి విదేశీయులకు దేశముల దృష్టి అబిస్సీనియాపైనున్నను ఆదేశపు ఖనిజసంపద ప్రపంచదృష్టి నంతగ ఆకర్షించలేదు. ఈనాడు ముస్సోలినీ యుద్ధసన్నాహము అంతులేని అబిస్సీనియా సంపద వివరములను ప్రపంచమునకు వెల్లడిచేయుచున్నది.

ఈసంపదయే ముస్సోలినీ దురాశకు కారణము. ఇంతవరకు ఇతరదేశములేవియు అబిస్సీనియాలో చొరబర్చుకొనలేక అంటి నైసర్గిక సంపదను కొల్లగొట్టలేకపోయిరి. ప్రస్తుతము అబిసీనియా విదేశవ్యాపారము సంవత్సరమునకు 2,000,0000 పౌనులకంటె ఎక్కువలేదు. ఇంతవరకు ఈ వ్యాపారమును వృద్ధిచేసికొనవలెనను అభిలాషగూడ అబిస్సీనియా ప్రజలకంతగ లేదుగాని రాస్‌టఫారీ ప్రభుత్వములో ఆధునిక పద్ధతుల ననుసరించి దేశాభివృద్ధి మార్గము ననుసరింపబడుచున్నవి.

ప్రస్తుతము అబిస్సీనియాలో ముఖ్యమైన పరిశ్రమలు రెండు: వ్యవసాయము, పశువుల పెంపకము. కాఫీ ఎగుమతి సరుకులలో ముఖ్యమైనది. అబిస్సీనియాలో ఎక్కడచూచినను కాఫీ అడవులే. కఫ్ఫారాష్ట్రములో ముఖ్యముగా కాఫీ బాగా ఉత్పత్తి అగుచున్నది. పదునొకొండవ శతాబ్దములో ఆబ్బులు ఎథోపియానుండి కాఫీ తెచ్చిరనియు, కఫ్ఫా రాజధానిలో విరివిగా ఉత్పత్తియగుచుండుటచే దానికి కాఫీయని పేరువచ్చినదనియు కొందరు చెప్పుదురు. అబిస్సీనియాలో గోధుమలు, బార్లీకూడా ఉత్పత్తియగును పండ్లు ఫలసాయములు సమృద్ధి

అబిస్సీనియా భూమి చాల సారవంతమైనది. సంవత్సరమునకు మూడు పంటలు పండును. ప్రత్తి, పొగాకు, మిరపకాయలు సమృద్ధిగా ఉత్పత్తియగును. కాఫీమాదిరిగానే ప్రత్తికూడ విరివిగా అడవులలో ఉత్పత్తియగును. ఇటలీ అబిస్సీనియాను జయింపగలిగితే కావలసినంత ప్రత్తి.

పశువుల పెంపకము.

అబిస్సీనియాలో పశువుల పెంపకము విరివిగా సాగును. తోళ్లవ్యాపారము చాలదూరదేశములతోగూడ జరుగుచున్నది. కొన్ని సంవత్సరములు 1,200,000 పౌనుల విలువగలతోళ్లు ఎగుమతి చేయబడినవి. దేశములో మొత్తము దాదాపు ఒక కోటి పశువులు వుండునని అంచనా వేయబడినది. పశువుల పెంపకమువలన అబిస్సీనియాలో నెయ్యి వ్యాపారమునకు గూడ బాగుగ సదకాశముగలదు.

మేకలు, గొర్రెలు, గుర్రములు, కంచరగాడిదలుగూడ అబిస్సీనియాలో విరివిగా గలవు. మేకల, గొర్రెల తోళ్ల ఎగుమతికూడ అబిస్సీనియాకు లాభకరమైన వ్యాపారములలోఒకటి.

తేనెటీగల పెంపకము మరియొక లాభకరమైన వృత్తి. అబిస్సీనియా అడవులలో ప్రత్తి, కాఫీ, గాక రబ్బరుకూడ విరివిగా ఉత్పత్తియగును.

అబిస్సీనియాపై ముస్సోలినీదృష్టి బడుటకు ఆ దేశపు ఖనిజసంపద కారణము.

బొగ్గు, నూనె, గంధకము, బంగారము, వెండి, రాగి గనులు అబిస్సీనియా నైసర్గిక సంపదను అధికముచేయుచున్నవి.

అబిస్సీనియా విదేశ వ్యాపారములో నూటికి పదితంతులు బ్రిటనుతో అబిస్సీనియాకును, బ్రిటనుకుగల వ్యాపార సంబంధములు ఆదేశముల రాజకీయ సఖ్యతపై ఆధారపడియుండును. అందువలన ఇటలీ- అబిస్సీనియా తగాయిదాలో ఇతర దేశముల వైఖరినిబట్టి అబిస్సీనియా అర్థికాభివృద్ధి కూడ నిర్ణయింపబడును.

అబిస్సీనియా సైనికబలము.

అబిస్సీనియా సైనికబలము ఇటలీ సన్నాహము వలన తెలిసికొనవచ్చును. ఇంతకుముందొకసారి "ప్రజామిత్ర"లో ఇటలీ, అబిస్సీనియాలబలాబలముల గురించి చర్చింపబడినది. అబిస్సీనియా సైనికబలమునుగురించి రెండువిధములైన అభిప్రాయములున్నవి. కొందరు జపాను, బెల్జియం, స్వీడిష్ సైనికోద్యోగులచే శిక్షణబొంది ఆధునిక యుద్ధపద్ధతులలో ఆరితేరిన సైనికులు అబిస్సీనియాలో ఉన్నారని చెప్పుచున్నారు. మరికొందరు అబిస్సీనియా మొత్తములో 100,000 మందికంటె ఎక్కువమంది సైనికులు లేరని చెప్పుచున్నారు.

ఆధునిక పద్ధతులలో తర్ఫీయతైన సైనికులు అడ్డిస్ అబాబాలోనున్నారు. గత రెండు సంవత్సరములనుండి బెల్జియం, జపాను సైనికోద్యోగుల తర్ఫీయతు రాస్‌టఫారి తన సైనికుల కిప్పించుచున్నాడు గాని అబిస్సీనియా సైన్యమంతయు ఆధునిక పద్ధతులలో ఆరితేరినదిగాదు.

అబిస్సీనియా చక్రవర్తి ప్రధాన సైనికాధికారి. ఆయన తరువాత చీఫ్ ఆఫ్ స్టాఫ్ అనే అధికారి ఉండును. ఆయనే యుద్ధమంత్రిగూడ. తరువాత జిల్లాఅధికారులు, వారి తరువాత రెజిమెంటు అధికారులు. వీరుగాక హిమార్ష్యయాస్ అనే నలుగురు ఉద్యోగీయులుండెదరు. వారు శాంతిసమయములో చక్రవర్తి వెంటనేఉండెదరు. యుద్ధసమయములో చక్రవర్తి మాదిరిగనే వేషము వేసికొని సైన్యమును పురికొల్పెదరు. అందువల్ల చక్రవర్తికి అపాయము లేకుండగనే ఒకేసారి నాలుగు ప్రదేశములలో చక్రవర్తి ప్రబోధము సైనికుల కందచేయవచ్చును.

సైన్యములో మూడు రకములవారు గలరు. కొంతమంది అవసరమైనప్పుడు యుద్ధమునకు గడంగువారు; కొందరు లీదవారు యుద్ధసమయములో మాత్రము ఆయుధముల చేబూనువారు; మరికొందరు జీతములపై సైన్యములో పనిచేయువారు.

అబిస్సీనియాలో పాతరకపు తుపాకులు, కొన్ని మరతుపాకులు, పది పన్నెండు విమానములును గలవు. కొన్ని టాంకులుగూడ గలవు.

అడ్డిస్ అబాబాలో ఒక తోటాల [illegible] రము దక్క అబిస్సీనియాలో తుపాకీలను తయారుచేయుటకు కార్ఖానాలులేవు. అందువలన కావలసిన తుపాకులుగాని, మందుగుండుగాని అయిపోయిన అబిస్సీనియా సైనికుల బల్లెములే బూటా. వలయును.

ఆయుధబలము తక్కువైనను ఉత్సాహము ఉద్రేకము అబిస్సీనియా సైనికులకధికము. అబిస్సీనియా యోధులు మరణమునకైన అంగీకరింతురుగాని అపజయము బొందుటకొప్పుకొనరు.

అబిస్సీనియా సైనికులకు ఒక ఇబ్బందిమాత్రముగలదు. రణరంగములోనున్న సైనికులు ఆహారమునకు వారే ఏర్పాట్లు చేసికొనవలయును. అందువలన సైనికుల భార్యలు రెండుమాసములకు సరిపోవు ఆహార పదార్థములను వెంటదీసికొని రణరంగమునకు పోయెదరు. అచట సైనికులకు ఆహారవసతుల నేర్పరచుటయేగాక గాయములు గలిగిన సైనికులను, ప్రాణములు గోల్పోయిన సైనికులనుబయటికిచేర్తురు.

అబిస్సీనియాస్త్రీలు రణరంగములో ఆయుధముల చేబూనుటకుగూడ వెనుకాడరు. చక్రవర్తిని ఇటీవలనే ఈవిషయమును ప్రపంచమునకు చాటి చెప్పినదికూడను.

రాస్‌టఫారి కొడుకు 18 ఏండ్ల వయస్సుగల యువరాజుకు సైన్యములో అపారమైన పలుకుబడిగలదు. అవసరమైనచో అతడుగూడ నాయకత్వమువహించును.

ఆధునిక యుద్ధపద్ధతులలో ఆరితేరిన ఇటలీ సైనికులు జయింతురో, లేక నేటివరకు పరాజయమెరుగని అబిస్సీనియా యోధులు జయింతురో దైవాధీనము. మొత్తముమీద యుద్ధమువచ్చినచో రెండుదేశములకుగూడ అపారమైనసష్టము సంభవించుటయేగాక ప్రపంచములో అనేక నూతన సమస్యలుగూడ బయలుదేరును.

అబిస్సీనియాను ఇటలీ జయింపగలిగినచో ప్రపంచమంతటిలో అతి పురాతనమైన అబిస్సీనియా సామ్రాజ్యము ప్రథమసారి పరాజయము బొందును. అట్లుగాక ఇటలీ మరియొకసారి అబిస్సీనియాచే ఓడింపబడినచో తెల్ల నల్లజాతుల సమస్య ఒక విధముగా పరిష్కారముగాగలదు.

—ప్రజామిత్ర.

విషమ పరిస్థితులు

ఇటలీ చక్రవర్తి జార్జి సార్వభౌమునకు సందేశమాపుట.

సామ్యుయల్ హోరుగారు ముసోలినీకి జాబువ్రాయుట.

గడచిన వారమున రాజీసంఘమువారు గావించిన సూచనలు ఇటలీ అబిసీనియా ప్రభుత్వముల కందజేయబడినవి. ఇటలీ ప్రభుత్వవారు రాజీసంఘ సూచనలు అంగీకరింప వీలుగాదని త్రోసివేసిరి. అబిసీనియా ప్రభుత్వమువారు రాజకీయ స్వాతంత్ర్యమునకు భంగము కలుగని విధమున రాజీసంఘమువారి సూచనలను అంగీకరించుటకు ఆక్షేపణలేదని తెలియజేసిరి.

ఇటలీవారి వైఖరి జనీవాయందు తృప్తిని కలిగించుటలేదు. సమితి ప్రతిష్ఠ కాపాడుటయో, సమితిని నిరుపయోగము గావించుటయో, ఒకటి తేల్చవలయునని గాఢమగు అభిప్రాయము బలపడుచున్నది. లావల్ గారు ఇటలీవారి వైఖరి [illegible] ఎట్లయినను లీగుప్రతిష్ఠ కాపాడవలెనని పట్టుపట్టియున్నారు. ఇటలీ చక్రవర్తిగారు జార్జి సార్వభౌమునకు ఎటులైనను శాంతి సమకూర్చవలయునని ఉత్తరము వ్రాసియున్నారు. శామ్యుయల్ హోరుగారు ముసోలినీగారికి ప్రత్యేకముగ ఉత్తరమును వ్రాసియున్నారు. ప్రస్తుత పరిస్థితులు విషమరూపమును దాల్చుచున్నవి. ఒక్కొక్క దేశమునకును ఎవ్విధమయిన వ్యక్తిత్వములును లేవు. ఒకరిపై నొకరు పగ సాగించుకొనుటకును ఇష్టములేదు. దైనిక పాలనా విధానమున అన్యోన్యముగనే యీ దేశములు మెలగుచున్నవి. ఇటలీమీద ఫ్రాన్సునకు అభిమానమున్నది. ఇంగ్లండు ఇటలీలమధ్యను అభిమానము చెడలేదు. వీరువ్యవహారముల విషయమున తీవ్రభేదభావములుదయించుచున్నవి. అందు అబిసీనియా వ్యవహారములే యీ చిక్కులన్నిటికిని కారణభూతములైనవి. తమలో తాము శ్వేతముఖులందరును నేకమై శ్వేతేతరులను పోరుటకై తీర్మానించుకొనిరా, లీగుకీవిషయమునకు స్వస్తి చెప్పవలసియుండును. లేదా అబిసీనియాను రక్షింపవలెను రాజీసంఘము వారా పరీక్షకు లోనైనందున ఇంతటి రాయభారములు అవసరములయినవి.

* * *

ఇటలీయందువలెనే అబిసీనియాయందును సమరోత్సాహము పూర్తిగనున్నది. శాంతచిత్తుడగు చక్రవర్తిగారినిమించి పోవుచున్నది. సమరోత్సాహము అబిసీనియాలో. రాజీఎంతమాత్రము గాదని అబిసీనియా ప్రజలతలంపు, అట్టితరుణమున ఇటలీవారిదాడినుండి శత్రుసంహారమునకు బూనవలయునని, అబిసీనియా సైన్యములు ముందుకురుకుచున్నవి.

ఇటలీనుండి ప్రతిదినము సైన్యములు బయలుదేరుచున్నవి. 85 వేలు సైన్యము గమ్యస్థానము చేరుగనిచోట్లకు బంపబడినవి. విమానములు, ట్యాంకులు, విషవాయువులు, మారణయంత్రములు అక్కడకు రవాణాచేయబడుచున్నవి.

చలిసంహారిణి

చల్దులు, కీళ్లనొప్పులు, గజేరియా భగంద్రములు (లూటీలు,) సుఖవ్యాధులు తప్పక గుణమిచ్చును. ఇంజక్షను అనవసరము.

40 రోజుల మందు రు 5—0—0

20 రోజుల మందు రు 3—0—0

టి. వేణుగోపాలయ్య,

నెల్లూరు ఏజెంటు:—

టి. నారాయణరావు,

ట్రంకురోడ్డు నెల్లూరు.

పండ్లు కట్టబడును
డాక్టర్
యం. కె. కోరాగారి
దంత చికిత్సాలయము,

ట్రంకు రోడ్డు, నెల్లూరు.



ఆహారమును బాగుగా నములుడు! జీర్ణశక్తి నెంపొందించుకొనుడు! ఆరోగ్యమును పొందుము! చెడిన, ఊడిన దంతములను పూర్తిగాగాని విడివిడిగా ఒక్కొక్కటిగాగాని కట్టించుకొని, సౌందర్యమును పొందుము. యువకులుగనుండు!

సౌందర్యమే సౌఖ్యము.

దంముల సెట్లు గ్యారంటీ ఉపయోగము

దంతములకు, చిగుళ్లకు సంబంధించిన అన్ని వ్యాధులలో మాసలహాకైకొని చికిత్సపొందుము సార్టీలు సులభము. అందరకు అందుబాటుగా నుండును.

లెనిన్ జీవిత సిద్ధాంతములు.

రచన: సూర్యనారాయణ రెడ్డిగారు

(విద్యార్థి- ఆంధ్ర రైతాంగ విద్యాలయం)

లెనిన్ రష్యాదేశమున 1870 సం॥ లో జన్మించెను. ఈయన జీవితము, కార్మికులు తమ యజమానులగు ధనికుల నెదుర్కొని పోరాడు చరిత్రలో మిళితమై యున్నది. ఒక్క దేశములోని కార్మికుల పోరాటమే గాదు, ప్రపంచములో కార్మికులను, యున్నతస్థితికి తీసుకొనివచ్చు మహోద్యమమును ప్రారంభించిరి. యిట్టిమహాపురుషుని జీవితసిద్ధాంతములు కార్మికులకును, ప్రస్తుత సంఘములవల్ల పీడింపబడు ఎల్లరును తెలిసికొనుట యత్యంతావసరము.

యీమహాపురుషుడు పుట్టినప్పుడు రష్యాదేశమును జారు అనే చక్రవర్తి పరిపాలించుచుండెను. యీజారు ప్రభుత్వము ప్రజాస్వాతంత్ర్యమునకు యొక్కట నిరోధకముగను, పెద్దభూస్వాములకును, వ్యాపారస్తులకు అనుకూలముగా నుండెను. ప్రజాభిప్రాయమును అనుసరించి పరిపాలించుటకు తగిన ప్రజాప్రతినిధుల సంస్థలా దేశమున లేకుండెను. ఒక్క వ్యక్తియొక్క నిరంకుశత్వమునకు లోబడి ప్రజలందరును యుండవలసిన పరిస్థితులా దేశమందుండెను. ఈసమయమందు ప్రజలలో తీవ్రాందోళనము అణచివేయుటకును, ఎప్పటికయినా రాజకీయాందోళకులు తయారగుదురని భయముచే ప్రభుత్వమువారు కొందరిని అనుమానించి, వారిని ఏవిధముగానో విప్లవకార్యములలో దించి కారాగారములకు పంపుచూ, దేశమంతటగూడా చారులను నియమించిరి.

యింతియేగాక కార్మికుల సమ్మెలలో, ప్రభుత్వమువారు జోక్యము కలిగించుకొని, సమ్మెకట్టిన కూలీలను తుపాకులతో కాల్చి వారిమనములందు అత్యంతభయోత్పాతములు కల్పించి వారిసమ్మె జయప్రదముగాకుండా చేయుచుండిరి. ప్రభుత్వమువారు మతగురువులను వశము చేసుకొని వారికూడా గూఢచారుల నిర్మించి, ప్రజలలో ఎవరెవరు తీవ్రవాదులో యను సమాచారము తెలిసికొని, వారిని ఏదోఒకవిధముగా నిర్బంధించుచుండెడివారు.

అట్టితరి రాజకీయాందోళకులందలి తీవ్రవాదులు యిట్టిపరిస్థితులలో ఎట్టిఆందోళనయు, గర్హింపవీలులేదని వారనుకొనుచుండిరి. అంత లెనిన్ ఈప్రజలబాధలకు కారణమేమి? యీ నిర్బంధవిధానమేల వచ్చెనని వారు నిదానముగా తెలిసికొని, మార్క్సుమహాశయుడు చెప్పిన గొప్పసిద్ధాంతములను, వాటియొక్క సత్యమును యీరాజకీయ ఆందోళకులు గ్రహింపలేదనివిచారించిరి. యీతీవ్రవాదులు చాలామంది వ్యక్తిత్వ సిద్ధాంతమునే నమ్ముచూ, లోకములో కొందరి చెడ్డవారివలననే ప్రజలకు ముప్పుకల్గుచున్నదనియూ, వారు పోయినయెడల మంచి పరిస్థితులు ఏర్పడగలవనియూ వాదించుచుండిరి. వీరు, జారుచక్రవర్తివారి మంత్రిబృందము వలననే ప్రజలు బాధపడుచున్నారనియు, వారినంపివేసినయెడల ప్రజలకు మంచిపరిస్థితులుగల ప్రభుత్వమేర్పడగలదని నమ్ముచుండిరి. ఒకవ్యక్తిలోనే చాలావరకు రాజకీయబలము కేంద్రీకరించి యున్నప్పుడు, ప్రజలు కేవలము ఆవ్యక్తులచే యీదౌర్జన్యములోని బాధలన్నియూ కలుగుచున్నవనియూ, ఆవ్యక్తిని చంపివేసిన సంతోషబాధలంతరించునని ప్రచారము వ్యాపించెను.

యిట్టిరకపు ఎంతవరకు లాభకరమో ఆలోచింపక కొందరు యువకులు తొందరపడుట లోకమున గానవచ్చును. యిట్టి ఆలోచనగలవాడే లెనిన్ యొక్క సోదరుడు, అలెగ్జాండరు. జారు చక్రవర్తిని చంపివేయుటకు పన్నాగము పన్నెను. అంతఅతడుపట్టుపడెను. అతనిని చంపివేయుటకు ప్రభుత్వాజ్ఞయయ్యెను. అతనిని ఉరిదీసినారుచూచుటకు (నిర్బంధములోయుండగా) లెనిన్, వారితల్లియు నిర్బంధములోయున్న కారాగారమునకు పోయిరి. అంత అలెగ్జాండరు ఉరితీయబడెను. లెనిన్ను, వారి కుటుంబమును ప్రజలు బహిష్కరింపమొదలిడిరి. యీబహిష్కారమునుచూచి లెనిన్ సహింపలేక చాలానొచ్చుకొనుచుండెను. కాని అలెగ్జాండరుయొక్క మార్గమును లెనిన్ తొక్కలేదు.

వ్యక్తిగత విప్లవకారులు, దేశములో ప్రజలు పడుబాధలు ఎందువలన వచ్చినవను విషయము గ్రహింపలేదనియు, వారలకు కార్మికుల యైకమత్యవలన ప్రస్తుతసాంఘిక, రాజకీయ, యార్థిక విధానములు పూర్తిగమార్చి, యిప్పుడు ప్రజలు పడుచున్న బాధలలో చాలవాటికి స్వస్తిచెప్పుటకు అవకాశములున్నవనియు, యీ వ్యక్తిగత విప్లవకారుల మార్గము నిష్ప్రయోజనమనియు, ఎంత యూనష్టదాయకమనియును లెనిన్ యెంచెను. మార్క్సు మహాశయులు చెప్పినరీతిని కార్మికుల యైక్యతవలననే, విప్లవమూలకముగ, ధనికుల నిరంకుశత్వమును తీసివేసి, కార్మిక రాజ్యాంగమును నిలబెట్టగలమని లెనిన్ యూహించెను. కార్మికోద్యమము నడుపుటకే లెనిన్యొక్క జీవితము ధారబోయబడెను.

లెనిన్ కార్మికోద్యమందు పాల్గొనునప్పటికి, రష్యాదేశమందు కార్మికపక్షము సరియైనపార్టీగా ఏర్పడలేదు. అందువలన లెనిన్యొక్క ముఖ్య కర్తవ్యము మార్క్సు సిద్ధాంతము లనుసరించి కార్మిక పక్షమును నిర్మించుటయే యయ్యెను. కాని రష్యాదేశములో జారు చక్రవర్తియొక్క నిరంకుశత్వము వలన ప్రభుత్వపక్షవాదమే, రాజకీయమని పరిగణింప బడుటచేతను, మార్క్సు సిద్ధాంతము హెచ్చుగా వెల్లడికాలేదు. కార్మికోద్యమమును అణగద్రొక్కుటకు ప్రభుత్వము వారు నిర్బంధవిధానముకొనసాగించుచుండిరి, లెనిన్ యొక్కపని బహిరంగముగా చేయ వీలులేక పోయెను. అట్టితరి లెనిన్ను అరెస్టుచేసి సైబీరియాకు పంపబడెను. అప్పటినుండి లెనిన్ విదేశములలోనేయుండి అచ్చటనుండియే కార్మికపక్షమును ఏర్పాటుచేసి అప్పటి పరిస్థితుల ననుసరించి రష్యాదేశములోని కార్మికపక్షము మార్క్సు సిద్ధాంతానుసారము నిర్మించెను. మార్క్సు సిద్ధాంతముయొక్క మూల సూత్రములను కాలమాన పరిస్థితుల ననుసరించి ప్రచారములోనికి తీసుకొని వచ్చెను. అంత కార్మికపక్షములో భేదాభిప్రాయములు జనించెను. కొందరు మితవాదులైరి మార్క్సు యుపదేశములను యప్పటి పరిస్థితులకను గుణ్యముగను నిదర్శనరూపముగా జూపుచూ కార్మిక విప్లవ పక్షమును నడుపుచుండెను కాని మార్క్సు యొక్క సిద్ధాంతములు రష్యాదేశమున కనువర్తింపజేయునపుడు లెనిన్కు ఎన్నియో ఆటంకములు కలుగుచుండెను. కాని యిట్టి పరిస్థితులలో మార్క్సు సిద్ధాంతములను విడనాడక కాలమాన పరిస్థితుల ననుసరించి ఆ బోల్షెవిక్ విధానమును మార్చుచుండెను. పార్టీయందు విభజన ఏర్పడకుండా చూచుచునే పని చేయుచుండెను. కొలది కాలములో కార్మిక పక్షమువారిలో తీవ్రభేదాభిప్రాయములు కొన్ని ముఖ్య విషయములందు కనబడెను. అప్పుడు లెనిన్ తీవ్రవాదులగు బోల్షివిక్కులను విడదీసి మితవాదులనుండి వేడిపోయెను. యీ సమయములో విదేశములలో నివసించుచు అచ్చటనుండి పత్రికలు, కరపత్రములు పంపుచూ కార్మికపక్షమును బలపరచుచు రాజకీయాందోళనము వృద్ధిపరచుచూ ప్రజలలో అశాంతిని కలుగజేసెను. వారికి మార్క్సు సిద్ధాంతము ప్రకారము రాజకీయమునందును, వర్తకమునందును, యితర సంస్థలయందును, ధనికుల ఆశయములెట్లు కాపాడబడుచున్నవో దెలియజెప్పుచూ, కార్మికులు, బీదరైతులు సుఖముగా లేకపోయినను, భీతిమాని, సామాన్యజీవితము జరుపుటకు ప్రభుత్వము సాంఘిక కట్టుబాట్లు, యార్థికపద్ధతులు, ఎట్లు ఆటంకపరచుచున్నవో బోధపరచి, వారు ప్రజాసామాన్యమునందు కూడా ప్రభుత్వమును యెదుర్కొనుటకు యాందోళనసల్పి, వీరందరూ విప్లవము తీసుకొనివచ్చి, నడిపి, అప్పటి ప్రభుత్వమును తీసి వేసి కార్మిక నిరంకుశత్వము నెలకొల్పి, కార్మికులయొక్కయూ, కర్షకుల యొక్కయూ యాశయములను ఎట్లు నెరవేర్చవలెనో, పత్రికలమూలమున లెనిన్ రష్యాదేశమున ప్రచారముచేసెను.

యీ ప్రచారమువలన కార్మికులయందును, కర్షకులయందును సంచలనము హెచ్చెను. కార్మికులు సమ్మెలను విరివిగా ప్రారంభించుచుండిరి. కర్షకులు కొన్నిచోట్ల తిరుగబడ మొదలిడి ధనవంతులగు భూస్వాములయొక్క ధాన్యమును కొల్లగొట్టి బీదరైతులను, వ్యవసాయకూలివారలను పంచుకొనుచుండిరి. ఆటువెనుక 1905 సం॥ రష్యాలో విప్లవమువచ్చెను. అంత ప్రభుత్వమువారు విప్లవమునందు పాల్గొనినవారిని చంపుచూ కొందరిని సైబీరియాకు పంపుచుండిరి. క్రమేణా యీ విప్లవమును అణచివేసిరి. దీనితరువాత యీ రష్యా ప్రభుత్వమువారు విదేశములలో అప్పుచేసిరి. యీ డబ్బుతో నిర్బంధవిధానము సాగించుచుండిరి. లెనిన్ విదేశములలోనే యుండెను. పోలీసు, గూఢచారులయొక్క అతి తీవ్రనిర్బంధ శాసనము అమలులో యుండుటచేత లెనిన్యొక్క సందేశములు పత్రికలమూలమున పంపుటకు చాలాకష్టముగాకూడా యుండెను. లెనిన్ నిరుత్సాహము కొందక దీక్షతో యీకార్మిక విప్లవ ప్రచారమును కొనసాగించుచుండెను రానురానుయీపక్షమువారి సంఖ్య హెచ్చుచుగుచూ మార్క్సు సిద్ధాంతముల యెడల వీరికి హెచ్చు నమ్మకముజనించెను.

యిది యిట్లుండగా లెనిన్ అంతర్జాతీయ కార్మికసంస్థను సమకూర్చి, అంతర్జాతీయ కార్మికోద్యమమును మార్క్సు సిద్ధాంతము లానుసారము నడుపుచుండెను. యూరోపు మహాసంగ్రామము జరుగకముందు యీసంస్థ అంతర్జాతీయ కార్మిక ప్రతినిధుల సమావేశమును జరిపెను. ఆ సమావేశమునందు "ఎప్పుడైనా దేశములమధ్య యుద్ధము వచ్చినప్పుడు కార్మికులు, యుద్ధ విషయములలో యాయా దేశముల ప్రభుత్వములకు సహాయము చేయరాదనియూ, యుద్ధము జరుగుచున్నప్పుడు, యుద్ధములో పాల్గొను ప్రభుత్వములవారు తమదేశ మిలిటరీ విషయములలో బలహీనముగా నుందురు. కాబట్టి అట్టితరి యాయా దేశములలో కార్మిక విప్లవములు తీసికొని వచ్చుటకు సులభముగా, అప్పటి ప్రభుత్వమును నిర్మూలింపవచ్చునని తీర్మానింపబడెను. అంత యూరోపు మహాసంగ్రామము వచ్చెను. కొన్ని దేశముల కార్మిక నాయకులు అంతర్జాతీయ కార్మిక తీర్మానమును పరిశీలించక యుద్ధములలో పాల్గొనిరి. యిట్టి కార్మిక నాయకులను లెనిన్ తీవ్రముగా ఖండించెను. మార్క్సు చెప్పినట్లు కార్మికులకు జాతీయభావముతో నిమిత్తము లేదనియూ, అన్ని దేశముల కార్మికులుకలసి లోకమందు కార్మిక నిరంకుశత్వమును నెలకొల్ప వలెననియూ అట్టితరి కార్మిక లోకమునకు ముక్తి కలుగునని వూహించి కార్మిక నాయకులలో కొన్ని దేశములవారు వారి ప్రభుత్వముతో సహాయపడిరని ఆఅంతర్జాతీయ కార్మిక సంస్థనుండి వీడి మార్క్సు సిద్ధాంతముల ప్రకారము కార్మికోద్యమును నడుపు యింకొక అంతర్జాతీయ కార్మికోద్యమును నెలకొల్ప నిశ్చయించెను. లెనిన్ తన పార్టీవారును కలసి మార్క్సు సిద్ధాంతములను, యుద్ధములనుగూర్చి నిజస్థితిని కరపత్రముల మూలమునను, యితర సంస్థల మూలమునను దెలిసి సైనికులలో కార్మిక విప్లవమునకు అనుకూలత సంపాదించెను. పెట్రోగ్రాడులోని సైనికదళమంతయూ బోల్షెవిక్కుల కనుకూలురైరి. యిట్లుండగా 1917 సం॥ రెండవ విప్లవము రష్యాలోవచ్చెను. మొదటి విప్లవమువల్ల జారుయొక్క అధికారముపోయి రష్యా రిపబ్లికయ్యెను. ఆటువెనుక 1917 అక్టోబరు మాసములో కార్మిక విప్లవమువలన, కార్మిక నిరంకుశత్వము లెనిన్యొక్క యాజమాన్యము క్రింద స్థాపింపబడెను. కాని యీ విప్లవము జరిగిన వెనుక యితర ప్రభుత్వములవారు భీతిజెందిరి. లోకము పుట్టినది మొదలు కార్మిక యాధిపత్యము ఎచ్చటను తీవ్రముగను, శాశ్వతముగను నెలకొల్ప బడలేదు లోకములో 6వ భాగమగు రష్యాలో కార్మిక ప్రభుత్వము నెలకొల్పబడినదని, వివిధదేశముల ధనవంతులు యీ దేశముతో ఎట్టి వర్తకములను సాగించక యాయా ప్రభుత్వములతో కట్టు కట్టిరి. దీనివలన రష్యాకు కొంత కష్టములు కలిగినను లెనిన్యొక్క అమోఘమైన సిద్ధాంతముల వ్యాపకముచే దేశములోని అశాంతితొలగి కార్మిక రాజ్యము సుస్థిర పద్ధతుచే స్థాపించబడెను. యీ కార్మిక యాధిపత్యము ఇంతవరకును నిరాటంకముగా జరుగుచున్నది. రష్యాదేశములో తిరిగి ధనికుల రాజ్యము స్థాపింప వీలులేకపోయెను.

లెనిన్ మహాశయునియొక్క ఆదర్శములు ప్రపంచములోగల కార్మిక సంస్థలచే నేటికి కొనియాడబడుచున్నవి. యీ మహాశయుడు చనిపోయినప్పుడు అన్ని దేశములవారును విచారించుటకు మొదటిసారి యిట్టి మహాపురుషులయొక్క జీవితము కార్మిక లోకమునకు తెలియజేయుట ముఖ్యము.

ఇంద్రియసంజీవినీవటి

స్త్రీవాంఛ లేనివారికి, యౌవనముపోయినవారికి, శుక్లనష్టము మొదలగు వ్యాధులచే వీర్యము పల్చనైనవారికి, స్త్రీల, కుసుమవ్యాధులకు వరప్రసాదము వంటిది. పథ్యములేదు అద్భుతమైన గుణమునిచ్చును.

50 మాత్రల సీసా 1 కి రు 1-8-0.

గ్రహణీ మాత్రలు

రక్త, జిగట, అతిసార, బాలగ్రహణి కలరా మొదలగు సమస్త విరేచనములకు అమోఘముగా పనిచేయును ఒక మాత్రతో గుణము కనుపించును.

25 మాత్రల సీసా 1 కి రు 0-8-0.

కేటలాగు ఉచితము—ఏజెంట్లు కావలెను

సత్తి వెంకటరెడ్డి,

ఇంద్రియ సంజీవి డిపో, రేకేటిపాడు,

పెనుగొండపోష్టు, పశ్చిమ గోదావరిజిల్లా

వెంకటగిరి ఎస్టేటు

పెళ్ళూరు తాలూకా

గుమ్మళంపాళెంపాడు రైతులస్థితి.

వేమవాంసాయి రయితులయినా జమీందార యితుల గర్గోలుమవిని యీవ్యాసముల వ్రాయ సాహసించితిని. మాగ్రామమునకు నూతలపాడు పొలిమేరమీద గుమ్మళంపాడు అను గ్రామము కలదు పదరు గ్రామమునకు యం 1-కి 50 మానికెలు తక్కువ 18 బస్తాలుతక్కువయిర్వగల మొమారు 200 యకరముల కలిగినఒకపంట చెరువు కలదు మాగ్రామరయితులుకూడా కొంత మాగాణి వాంసాయివార్కి కలిగియున్నారు. సదరు చెరువుదుస్థితిలోయున్నదనియు మంచిమరమ్మతు చేయించవలయును అనియు అనేకపర్యాయములు అనేకఅర్జీలు శ్రీరాజావారికి పెట్టుకొనియుండగా అవసరమైన మరమ్మతులు చేయించేయక నిర్లక్ష్యభావముతో విచారించువారు లేక హీనస్థితియందు వుండియుండెను. సదరు చెరువుయినగలేను అను యొకటి అడ్డముచేయబడి కొద్దివర్షమునకే నిండునదిగాను దీనికిసాటిఅయిన చెరువు మాతాలూకా (తంగోలు) 200 గ్రామములలో కంచుకాగడాపెట్టి వెతికినా కనుపడదయ్యె.

గత 1934 సంవత్సరం జులై నెలలో కొద్ది వర్షమునకే చెరువుపూర్తిగా నిండగా రయితులు సంతోషముతో యం 1-కి రు 25-0-0 లు ఖర్చు పెట్టి పత్తులచేసి వడ్లవల్లకముచేసియున్నారు. సదరు పైరురెండు నెలలు పెరిగినతర్వాత సెప్టంబరు నెలలో తపాచముకురిసి చెరువుపెద్దగండి తెగిపడి నీరంతయు వెళ్ళిపోయినది సదరు వేసినపైరు ఎండి రయితులు దుఃఖముతో బొందుగట్టి కొకుకొనియున్నారు.

సదరు సాగురయితులు శ్రీ వెంకటగిరి జమీనువారికి చెరువుతెగిపోయినదని మేలుకోలుపు అర్జీలుపెట్టుకొనగా వీరినితలచువారు, వీరి కష్టములనుచూచువారులేక, పెట్టినఅర్జీలు ఏ లెజిస్లేటివ్ కౌన్సిలుబల్లక్రిందనోపడి మరమ్మతు చేయువారు లేక యుండగా మాగాణిరయితులు కలిసి చందాలువేసుకొని యీదిక్కులేని ప్రేతకళమును దహనసంస్కారములు జరిపిపడినగండి షుమారు 600-0-0 లతో పూడ్చియుండిరి.

శ్రీరాజా గారు మాగాణికిస్తు నీటితీర్వ రిమిషను అనివలనకే చెరువుమరమ్మతు చేయించిన వారికలె నీటితీర్వతోసహా పూర్తిపన్ను వసూలుచేసినారు పిచ్చిరయితులు న్యాయవంతులు అమాయకులగు రయితులు రాజాగారిదౌర్జన్యము పడలేక పూర్తిపన్ను చెల్లించిరి.

చెరువుతెగి పంటనష్టమయి బాధపడుకొను విషయమై గవర్నమెంటు గ్రామాదులలో వచ్చునపైనను పన్ను వసూలుచేసిన గ్రామము కనుపడదని నేను చెప్పగలను.—సవతితల్లి ప్రేమ బిడ్డలమైతిమి.

యీ సంవత్సరమైనను మరమ్మతులు తగిరా చేయించుదురని బండెడాసలతో యుండగా తలచుకొననివారులేరు. యీసంవత్సరము ముందు తొలకరించినది. వరి చల్లకుందాముఅని సంతోషముతో యుండగా మొదటి వర్షమునకే చెరువునకు పెద్ద గండిపడి, నిరాశాపరులైరి వీరికష్టములు గట్టెక్కిచ్చువారులేరు వీరి అదృష్టదేవత నిదుపోదు వరుని వరించి అష్టకష్టముల పాలుపడి వదలు వితంతువయ్యె దారిద్ర్యదేవత వీరి చెంగుపుట్టు తాండవమాడుచుండె. నర్తుంపతనికి వంధనొరికి నట్లు ట్రాయి చెరువులమారాచి సిగ్గుపడవలసిరచ్చె

కనిగిరి తాలూకా
మొగల్లూరు గ్రామం

రు 25 లు బహుమానం

యువనామ సంవత్సర శ్రావణ బ౧౫ లు తారీఖున కంచర్ల జానికమ్మ పేరటికి శేరెడ్ల అయ్యన్న కొడుకు కొండయ్య నెల 1 కి రు 100 కి రు 0-8-0 లెఖను వడ్డితో రు 400 లకు వ్రాసియిచ్చిన ప్రాంసరినోటును యువనామ సంవత్సర శ్రావణ బ౧౮ లు తారీఖున శేరెడ్ల కాలకోటయ్యకు సదరు జానికమ్మ అర్జుతోకి యివ్వబడి తిరిగి కోశేటి ఆదినారాయణశెట్టి నయిన నావల్ల రు 360 లు తీసుకొని సదరు కాలకోటయ్య 29—6—35 తేది సదరు ప్రానోటు ట్రాన్సుపరుచేసి యిచ్చినాడు సదరు ప్రానోటు యిప్పటి 5-6 రోజులక్రిందట యొవ్వటనో పోయినది. సదరు ప్రానోటు యొకరికయినా చిక్కినచో యీ క్రింది వారికిపంపిన యొడల వారికి రు 25—0—0 లు బహుమానముగా యివ్వబడును.

కోశేటి ఆదినారాయణశెట్టి.

ఎస్టేట్సు ల్యాండు ఆక్టు

1934-వ సంవత్సరపు అన్ని సవరణలున్నూ, ఇనాముల బిల్లున్నూ, చేర్చి, అన్నివివరణములున్నూ, యీ ఆక్టు క్రింది వ్యవహారములకు లిమిటేషనుకాలు తెలియగల షెడ్యూల్లు తోజిన్ని తెలుగున వ్రాయబడి చక్కని బైండు చేయబడినది. ఆర్డరుతో సొమ్ముపంపువారికి పోస్టేజి సహా రు. 1—6—0 లు V. P. గా పంపగోరువారు రు 0-8-0 లు పోస్టు చీట్లు అడ్వాన్సు పంపవలెను. మేనేజరు:—

తెలుగు లా జర్నలు ఆఫీసు,
నెల్లూరు.

అంగడియందు అన్నివున్నవి కాని అల్లుడునోట శనివున్నదని అమృతతుల్యమగు చెరువుతెగి రయితులు కష్టపడుతూయుండగా దివాణంవారు శిస్తుచెల్లించమని శల్యూమాఖ్యాకిస్తి పెట్టివున్నారు పూర్తిశిస్తు వసూలుచేయ ఢంకా కొట్టుచున్నారు. మహారాజా కుమారరాజాగార్లు కౌన్సిలు హాలునందును కాస్మాపాలిటన్ క్లబ్బునందును వుంటూ దేశాభ్యుదయమునకు కొంపవిడచి కష్టపడుచున్నాము అని చూపరులకు తమ వ్యక్తిత్వము వెలిబుచ్చుచున్నారు. స్వర్గీయ దాదాభాయి నౌరోజి గారు నుడివిన (హోంరూల్) నీయింటిని నీవు ముందు బాగుచేసుకొను అను మూలవాక్యములను గమనించకోరుతాను. అద్దెముగింజలకు అరిసెలు పీకపోతే తూమెడుగింజలు దూడతిన్నది అను సామెత సార్థకపర్చక రయితు పునాది వేయకోరుతాను. యథారాజా తథాప్రజా అను నార్యోక్తి గమనించకోరుతాను. అధికార వర్గము నయినను మాచెదయన్ని కౌన్సిలు యొలెక్షను ఒక సంవత్సరము పొడిగించినట్లు తెలుస్తుంది. యీ అనాథ మొరలవినువారు లేరయ్యె.

మా జిల్లా మద్రాసు కౌన్సిలు రయితు మెంబర్లు అయినను కౌన్సిల్ నందు (జమీందారి ప్రజల హక్కులను కష్టములనుండి తొలగించు ఒక బిల్లును కౌన్సిల్ నందు పెట్టి గవర్నమెంటు సూపర్వైజరీ కమిటీ చూచున్నట్లు అను బిల్లును మూవు చేయుట బాగుండునని రయితు సోదర కౌన్సిల్ మెంబర్లకు మనవిచేయుచున్నారు.

—ఒక రైతే.

"ప్రకటన"
నెల్లూరు పర్మెనెంటు ఫండు (లిమిటెడ్) నెల్లూరు

ఒక సంవత్సర పరిమితిగల ఫిక్సెడు డిపాజిట్లు ఫండు చందాదారుల వద్ద నుంచి సం 1 కి రు. 100 1 కి రు. 3—8—0 లు వడ్డీవంతున డి పా జిట్లు తీసుకొనబడును.

బి. ఆదిశేషయ్య,
కార్యదర్శి.

డాక్టర్ టి. యస్. రామ్‌గారి స్పెసిఫిక్స్
స్త్రీలకు దివ్యౌషధములు.

ఈదిగువ నుదహరించిన డాక్టరు టి. యస్. రామ్‌గారి స్పెసిఫిక్స్ స్త్రీలపాలిటి వర ప్రసాదిని అని ప్రత్యేకముగా చెప్పనక్కరలేదు



ఈ స్పెసిఫిక్స్ ఎందరో స్త్రీలు బహుయిష్టములో నుపయోగించి స్వస్థతను బొందుటయేగాక, సంతానముగూడ గలిగి సౌఖ్యముగా యున్నారు. పుచ్చుకొనుటకు ఇంపితముగానివి, గుణములేని మందులయినవాటిచే వృథా కాలయాపనజేసి వ్యాధిని వృద్ధిజెందింపకుడు.

బహిష్టము శూలనివారణి.

2. మర్మస్థానమునుండి విశేషముగా రక్తముబోవుచూ దానిచే గలుగు వ్యాధులకు దివ్యౌషధము.

3. ప్రసవ కాలామృతము:—దీనిని ప్రసవించుటకు వారం, 1 రోజులు ముందునుంచి నుపయోగించిన కష్టములేక సుఖప్రసవము గలుగును.

4. ప్రసవించిన తర్వాత నుపయోగించు ఔషధము:—దీనిని వాడిన మలినమును పూర్తిగా బోగొట్టి తల్లి బిడ్డను ఆరోగ్యముగానుంచును.

ఖరీదు:—పైనమూదుపరచిన 1, 2, 3 ఔషధములు ఒక్కొక్కటిన్ని రు. 3 లు. 4-వ ఔషధము రు. 2 లు.

పోస్టుద్వార తెప్పించుకొనువారికి 8 అణాలు ప్రతేకముగా ఛార్జీచేయబడును. ఔషధములతోగూడ వాటిని వాడు పద్ధతులు పత్యమువగైరా వివరములు పంపబడును.

డాక్టరు టి. యస్. రామ్ యల్. ఎచ్. యం. యస్.(హోమియోపతి)
అద్యతుంవారివీధి, నెల్లూరు

స్టౌ బీడి



ఒకసారి పీల్చి పొగాకుయందలి సువాసన గమనింపుడు.



రతి మాత్రలు

స్త్రీ పురుషులకు ఆనందములో తనివితీర్చుటకివియే?

ఇందు రస విషాదులు చేర్చక కస్తూరి, బంగారు, హిమాలయపర్వత వనమూలికలతో గొప్ప రోగీశ్వరుడవద్ద గ్రహించి ముసలితనము లోకములో లేకుండజేయుటకు వీర్యపటుత్వము లేనివారికి లేపనశక్తి కలిగించుటకు సంతానప్రాప్తిలేని స్త్రీలకు పుత్రసిద్ధి పెట్టుటకు ప్రయత్నించి ఈమహారోగరాజము వెల్లడిచేయుట కవకాశము కలిగించితిమి. సంకోచించక వాడితీరుడు, లేదా విచారించిన లాభమున్నదా? గుణములేనిచో దబ్బు వాపసు చేతుము. అరగంటలో వీర్యమును రాయివలెజేసి రమించుటకు ఉల్లాసము కలుగజేయుటలో గ్యానరైపనికిరావు. మాచెడకేల కార్డువ్రాయుము.

60 మాత్రలు 5-0-0
కాంబిల్యా— 80 మాత్రలు రు. 8-0-0

డాక్టరు
ఎ. సాంబమూర్తి,
చికాకోలు.

విశేషముల అభిప్రాయములకు పత్రికాధిపతులు ఉత్తరవాదులు కాజాలరు.

జమీన్ రైతు
శుక్రవారము.
27–9–35

పల్లెటూళ్ల ఘోష

ఋణబాధల కోర్వలేని బీదరైతాంగమునకు ఇచుక సహాయమును సూచించుటకు ఇండియా దొరతనమువారు సివిల్ ప్రొసీజరు కోడ్డును సవరింపదలచినపుడు దేశమునందలి ధనికులవలన నెక్కువ ప్రతిరోధము గలుగుచున్నదని వినుట కెంతయు విచారము గలుగగలదు. కారాగార శిక్షణమును తీవ్ర నిషిద్ధముగాకుండజేసి రైతు ఋణములను ఆస్తిమీద వసూలు చేయించుకొనుటకొరకు కించుక పక్షపాతము జూపవలయుననినపుడు ధనికులు కినిసినచో, నిక బహుళ గ్రామ సమన్వితమైన భరతవర్షమున నెంత అతృప్తి ప్రబలియున్నదో సులభ గ్రాహ్యము కాగలదు. ఋణబాధలు ఆబాలగోపాలము అల్లుకొనిపోయి, స్వార్జితముతో తాతలనాటి సర్వస్వమును ఆర్థిక పతనమున కూల్చించుకొని సత్యనిరతుడగు బీదరైతు తెన్నుగానక పరితపించుచుండ, అవకాశము లభ్యపడెనుగదా, సులభముగ భూస్వాములను కబళించుకొందమను పేరాస ఋణదాతయందుద్భవమందినపుడు, దేశమునందు శరవేగమున ప్రజ్వరిలుచుండు విప్లవభావ పరంపరల ధోరణిని వెన్నంట నెవరితరము?

గ్రామజీవనమా ఆకర్షణీయము గాదాయె. గ్రామ పరిశ్రమలా అనాదరణీయములయ్యె. గ్రామ సాంఘికాచారములు, నిర్మాణ విధానములు గౌరవనీయములు గాకపోయె. నగరవాసములు ఆదర్శములయ్యె. నగరజీవనము అవశ్యముగా తటస్థమయ్యె. నగరములే సౌభాగ్యమునకు కేంద్రములయ్యె. విద్యాశాలలేమి, వైద్యశాలలేమి, న్యాయస్థానములేమి, రక్షకస్థానములేమి, వర్తకశాలలేమి కర్మాగారములేమి, పారిశ్రామిక నిలయములేమి, సర్వమునకును నగరములే నిలయములు గావలసివచ్చెను. ఇక గ్రామముల మొగముచూచువాడెవడు? కావుననే, నేడు గ్రామములు నిర్జీవములయినవి. గ్రామ నిర్మాణము శిథిలమైనది. గ్రామ జీవనము అనాకర్షణీయమైనది.

కర్తవ్యము? నగరములా బాధకరములు గాకపోయెను. నిరుద్యోగసమస్యయా దినదినాభివృద్ధి యగుచుండెను. విద్యాలయములా సమస్యను పెంపొందించినవే గాని, సంస్కరించు మార్గము కనులకు తట్టవాయె. విద్యాప్రదానమా దేశాభివృద్ధి దాయకము కాదయ్యె. నూతన కార్మికాగార నిర్మాణములా కోటీశ్వర సాధ్యముగాని, భరతవర్షమునందలి బీద రైతాంగమునకు లభ్యమగునవిగావు. ఆంధ్రదేశమువంటి దొక కాగితముల కర్మాగారమును సాగింపలేక పోయెననిన, ఇండియాలో పాశ్చాత్య దేశముల లట్ల కర్మాగారోద్యము విజయవంతము కాజాలదని ఎరుగనగును. జనసామాన్యము శాంత జీవనముచేయుచూ, నిరాడంబరులై గ్రామ సీమలందు, కాలము గడుపుటకు వాడుక గల్గినవారేగాని, క్రిక్కిరిసిన నగరములందు, యంత్రాగారముల మధ్య, నిరంతరభావ సంఘర్షణలకు లోనై, ధనపిశాచా పీడనమునకు దాసులయి నిరంతర అతృప్తి, అవిశ్వాసములకు వాడుక పడినవారు గారు. సామ్రాజ్యములు జనించినను, అస్తమించినను, తమ గ్రామపాలనా నిర్మాణ విధానమున కొత్తిడి గలుగకుండుటచేత, గ్రామ సౌభాగ్యము చిరస్థాయిగ నుండినది. వర్తకము పరిశ్రమ గ్రామజీవనమునకు అతీతముగాక, తృప్తికరముగనుండినది. ఒక కాసు వెడలుటలేదు. ఒక కాసు లోనికి రానవసరమునులేదు. నిత్యసంతృప్తిగల గ్రామజీవనముగదా భారత రాజ్యలక్ష్మిని నిరంతర సంతోష లాలసంజేసినది. గ్రామ జీవన నిర్మూలనమేగదా నేటి ఆకలిబాధలకును, ఋణపీడనములకును, నిరుద్యోగములకును బలిగావించి, అశ్రుధారలను గార్పించునది.

మహాత్ముడు గ్రామోద్ధరణ మన్నాడు. దొరతనమువారు మీాకన్న మేమే ముందన్నారు. అన్ని రాజకీయపక్షాలును పల్లెలో, పల్లెలోయని కేకలువేయుచున్నారు. ఇతరదేశములందును గ్రామోద్ధరణ సమస్యయే, రాజనీతి కోవిదులను వేధించుసమస్య. అయినను. దేశోద్ధరణ దీక్షాదక్షులగు నాయకోత్తములు తమ గ్రామములను సర్వవిధముల నుజ్జీవింపజేయుచున్నారు. మన దేశమునందో? దొరతనమువారు గ్రామోద్ధరణమునకు ప్రసాదించిన కోటిరూపాయలకుగా స్థానిక దొరతనాలు సూచించే కార్యక్రమాలు గమనించు వారికి, ఇంకానిలిచియుండు గ్రామజీవన శేషాన్ని నిర్మూలించే విధానాలే కానబడుచున్నవి.

రస్తాలువేయించిననూ, ఇచుపదారులుపరిపించిననూ, విద్యుత్తును వెచ్చల్లిననూ, వైద్యశాలలను నెలకొల్పిననూ, బావులుత్రవ్వించిననూ, గుంటలుపూడ్చిననూ, గ్రామములు చిగిరించేదెట్లు? గ్రామస్థులగు రైతులు తమదుర్భరఋణములనుండి విముక్తులయ్యేదెట్లు?

గ్రామజీవనముమీాద జనులకు అభిలాషకలుగు పరిస్థితులు కల్పించవలసిన విధి నాయకులది. గ్రామజీవనములేమసంకల్పముకూడానని నేడు దొరతనమువారు ప్రకటించుటచేత, తదర్థమువలయు సకల సహాయముచేయుట వారిభుజములమీాద నున్నది. గ్రామమునకువలయు సకలవస్తు నిర్మాణమునకును గ్రామములేయారు చేసికొనుమార్గము లన్వేషింపవలయును. గ్రామములలో వృత్తులునశించుటకు కారణములారసి, వానింబునరుద్ధరించుటకు బూనవలయును. విదేశపుసరకుల పోటీలకాగలేక జీర్ణించిన వస్తునిర్మాణమునకు చేయూతనొసగవలయును. గ్రామజీవనమున కలవడిన పరిశ్రమలను పోషించవలయును. గ్రామస్తులచే తయారుచేయబడు సామగ్రిని కొనుగోలు చేయుటకు అవకాశములు కల్పించవలయును.

బీదరయితులు ఆర్థిక పతనముచేత కర్షకవృత్తిని సైతము మానివేయుచున్నారు. జీవనాధారములగు కర్షకసామగ్రిని సయితము విక్రయించుకొని కాలము గడుపుచున్నారు. ఇట్టి పరిస్థితులలో నెటుల వృత్తులు నెలకొల్ప బడగలవు. దొరతనమువారు కడు శ్రద్ధవహించి, ఆర్థిక సౌకర్యములను గావించవలయును. నిపుణుల సహాయమును, చవుక పరికరములను, విశేష ఫలప్రాప్తి సూచనలను గ్రామస్థులకు చేకూర్చవలయును. అనవసర ఖర్చులగు విదేశ వ్యామోహములనుగాని, లేవలేని స్థితికి దెచ్చిన న్యాయస్థాన వివాద విధానమును గాని రూపుమాప వలయును. కోట్లకొలది ద్రవ్యమును నిరుపయోగ వస్తువులకొరకు వెచ్చించు భ్రాంతిని నిర్మూలింప వలయును. లేదా, అట్టి వస్తువులు దేశమున నడుగిడకుండు మార్గముల నన్వేషింప వలయును.

నాడుగదా తిరుగ గ్రామజీవనము చిగురించును. నాడుగదా, ఆశ్రమములు వర్ణధర్మములు, సాంఘిక పాటవములు భౌతి కాధ్యాత్మిక తత్వ విచారములు యథావిధి సాగగలవు. నాడుగదా గ్రామ సౌభాగ్యలక్ష్మి చిరునవ్వులతో క్రీడింపగలదు.

సింహపురి వ్యాయామ మండలి, నెల్లూరు.

స్వతంత్రదేశములందు మత విద్యాప్రచారమునకు తోడు శరీరవ్యాయామమును దొరతనమువారు శద్ధశ్రద్ధతో పోషించుచున్నారు. శరీర సౌష్టవమునకు ఎక్కువప్రాముఖ్యమొసగ బడుచున్నది. ప్రతివ్యక్తికిని సైనికశిక్షణము నిర్బంధముగ గరపబడుచున్నది.

నెల్లూరు ముచ్చట్లు.

(విమర్శకుడు.)

రాపూరు తాలూకా తహసీలుదారుగారయిన్న రామలింగంవాదరిగార్ని కూడ వెంకటగిరి దివానుపదవికి అడిగారని వెంకటగిరి పుకారు. వాదరిగారు సమర్థుడే, యోగ్యుడే, చల్లనిపాలకుడే. కాని యీాబురదలో సంపూర్ణాధికారం లేకుండా కాలుపెడితే, ఇదినమ్మరదునుగాదు కడుక్కొంటేపోవడానికి కమ్మరదును. కాబట్టి తగిన జాగ్రత్తతో కాలుపెట్టడం ఉభయులకు శ్రేయస్సు. కాని మీారుగూడ రారట.

* * *

సంపూర్ణాధికారాలిచ్చేటట్లుంటే లేటు దివాను సుబ్బరావుగారుమాత్రం లేదా? సంపూర్ణాధికారాలుపొందే నిమిత్తమే రైతులు ఐ. సి. యస్. దివానుకావాలనేది. దివానులేకపోతే అసలు చెరుకుందనేభయం, దినదినం హెచ్చుతూనేవుంది.

* * *

వెంకటగిరినుండి నెల్లూరువచ్చే మోటారు బస్సులలో రామారమణయ్యగారి బస్సులలో మాత్రం ఎక్కువని తమతాబేదారులకు తమమాట వినేవాండ్లకు హుకుములు పొదరు చేయించడం ఎస్టేటువారికి తగనిపని. జగడాలుపెంచి లాగుపడే మధ్యకారివారిమాటల శ్రోసిపుచ్చడంమేలు నెకండు ప్రిన్సుగారు.

* * *

కనిగిరిరెడ్డిగారు ఎదురుతిరగడం నిజంకాదంటారు మర్మమెరిగినకొందరు. కనిగిరిరెడ్డిగారు, వారిమిత్రులు బుచ్చిరెడ్డిగారు మాట్లాడుకొని కుమారరాజాగారిమీాదకు కవ్వించారని, కుమారరాజాగారు బుచ్చిరెడ్డిగారితో, వారిని లోపరచమంటే వారివరాలన్ని అనుగ్రహించి లోపరచడానికి సిద్ధంగా వున్నారని కొన్నిరహస్య వాక్యాలు చెప్తూవున్నారు కొందరు. కాని నేచెప్పేదేమిటంటే కనిగిరిరెడ్డిగారు, విద్యాధికుడు, స్వతంత్రుడు, కాష్టసుఖనిష్ఠుడు, జస్టీసు బురఖాలో దూరియున్నా, కాంగ్రెసు భావాలు లోపలజీర్ణించియున్నవాడు, కాబట్టి అట్టిపెద్దమనిషి మాటిమాటికి రంగులు మారుస్తాడని నమ్మడానికిలేదు. అథవా మారుస్తాడా, రెడ్డిగారికేవేని లోటుపాట్లు యితరులకేమున్నవి? సంశయాత్ముల నమ్మించడానికి కాలమే ఎదురురాస్తున్నదని నామతం.

* * *

కాంగ్రెసు లక్ష్మయ్యగారి జాబుచూచాము. వచ్చేపర్యాయం జవాబిస్తాం.

ప్రపంచములో ప్రతిదినము 80 కోట్లమంది సినిమా ప్రదర్శనములను జూచుచుందురని అంచనా వేయబడినది యీా పరిశ్రమమీాద పెట్టుబడి మొత్తముమీాద 70 కోట్ల పౌనులుండునట.

ఇండియాదేశమునందలి విద్యావిధానము ప్రజాభ్యుదయమునకు బాధకరముగాదుగదా, శరీర వ్యాయామము పాఠశాలలయందు నిరాదరణమును బొందుచున్నది.

యీాలోపములు ప్రజాసేవాసంఘములవారు తీర్పక తప్పదయ్యెను. వ్యాయామసంఘములు పల్లెప్రదేశములలో నెలకొల్పుట ఆవశ్యకమని మాళవ్య పండితుడు డాక్టరు మూంజేగారును హెచ్చరించుచున్నారు.

నెల్లూరు మండలమునందు సింహపురి వ్యాయామమండలివారు మండలి. వారు గావించు సేవ యీా కొరతను చాలవరకు తీర్పగలదు. గడచిన నాల్గు కోట్సర సంవత్సరమున గౌ॥ రామచంద్రారెడ్డిగారు మద్దిలినటుల ఈ సంఘమువారు మండలమునకే గాక, రాష్ట్రమునకంతకును ఆదర్శ ప్రాయములయ్యెదరు గాక.



మిస్. శ్రీరంజని



పాతపల్లి సుబ్బారావు



యస్. వి. యస్.

Natya Kalaprapurna

Mr. T. Raghavachari, B.A., B.L.,

BELLARY.

Greatest Dramatist:- Artist in India

Dr. Rabindranad Tagore Says:-

".....For an all India claim, I should give my palm to your Andhra Actor Mr. T. Raghavachary, B.A., B.L., Bellary."



మంత్రవాది కేవయ్య

తెలుగు టాకీలలో

లక్ష్మీ ఫిల్మ్స్ లిమిటెడ్ వా

తొలిపది

'ఆబాలగోపాలమున కెరుక

ఈ పౌరాణిక తెలుగు టాకీలో సుప్రసిద్ధ

ఆంధ్ర దేశమందేగాక యూపద్భారత వర్షమునందు సైతము నాట్యకళయం దగ్రగణ్యులని విమలయశస్సు గడించిన, నటసార్వభౌములు, ఇంగ్లండు, జర్మని, ఫ్రాన్సు మున్నగు పరదేశములకేగి పాశ్చాత్య నాట్యకళ సాంప్రదాయములను గుర్తించివచ్చిన కళాకోవిదులు, నాట్యకళా ప్రపూర్ణ టి. రాఘవాచారిగారిని ఎరుగని వారు ఆంధ్రులలో నుండజాలరు.



వి. వి. సుబ్బారావు



నాట్యకళా ప్రపూర్ణ టి.

Apply for Advance Booking to:

Lakshmi Films Ltd.,

37, Thatha Muthiappen St.,

G. T. MADRAS.



మాష్టర్ మల్లేశ్వరరావు



సంగీతవిద్వాన్ అద్దంకి శ్రీరామమూర్తి



దొమ్మేటి సూర్య





ఏ. టి. రామానుజులు హర్మోనిష్టు



మిస్. లీలా

నాట్యకళాప్రపూర్ణ
టి రాఘవాచారి బి.ఎ.,బి.ఎల్. గారు, బళ్లారి.

అఖిల భారతావనియందు గొప్ప నాట్యకళోపాసకుడు

డాక్టరు రవీంద్రనాథ టాగూరుగారి ప్రశంస:—

అఖిల భారతావనియందు మీ సుప్రసిద్ధ నాట్య కళోపాసకుడగు టి. రాఘవాచారిగారికి నా అభినందనములు.



బండా కనక లింగేశ్వరరావు,
బి. ఎ., బి. ఎల్.

వయు గారంభము

త్వరలో పూర్తిగానున్న

పరరక్షణం

యగు మైలవరంపాటలతో,

ఆంధ్రనటీనటులు పాల్గొనుచున్నారు.



గాఘవాచారిగారు

తక్కిన పాత్రధారు లీవరలో సినిమాలందేమి, నాటకరంగమునందేమి అమిత విఖ్యాతయశములను గడించిన వారలే!

ఈ చిత్రమునకు ఒక లక్షరూప్యము లకుపైగా ఖర్చగునని అంచనా వేయబడినది. మొంతద్రవ్యము వెచ్చించియైనను యీచిత్రము అన్నివిషయములను ప్రవీణులైనవారిచే, సర్వాంగసుందరముగా తయారుచేయించుటకు లక్ష్మీఫిలిమ్సువారు సంకల్పించి యున్నారు.

లక్ష్మీ చలనచిత్రములు
రసవత్తర చిత్రములు



ప్రకాశ గోపాలం



మాధవపెద్ది వెంకట్రామయ్య



ఆంధ్రగాంధర్వ కొప్పవరపు వేమగిరిరావు

సింహాపురి వ్యాయామ మండలి

నెల్లూరు.

ఈ మండలియొక్క ద్వాదశ సంవత్సర ప్రారంభోత్సవము 22-9-35 సాయంత్రము 4-30లకు గాంధీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి యాజమాన్యమున నతి వైభవముగా జరిగినది. శ్రీయుత యం. యస్. రాఘవన్ యం. ఏ., రాజాగారి కలాశాల ప్రిన్సిపాలుగారు ఉపన్యసించుచూ విద్యార్థులు జాతీయ వ్యాయామములందు ఎక్కువ శ్రద్ధ కలుగ జేసికొనవలయునని నొక్కి వక్కాణించిరి. భారతీయులు పాశ్చాత్య దేశములతో ప్రపంచముతో పోటీ చేయుచున్నందులకు హర్షించిరి. సింహాపురి వ్యాయామ మండలివారు పట్టుదలతో గావించు కృషినిగూర్చి సంతసించిరి. తర్వాత వ్యాయామ మండలి సభ్యులు ప్రదర్శనములు గావించిరి. సూర్యనమస్కారములు, దొరుపనులు, లాఠీలు, కర్ర, కత్తిపనులు, దండెములు, ఆసనములు ప్రదర్శింపబడెను. అధ్యక్షులవారు మండలివారు గావించిన కృషికి సంతసమును తెల్పుచూ, తమరి కొంతకాలమునుండియో యీ మండలిని పనిచే యుచుండునప్పుడు చూడ నిష్టముండినదనియూ, యీ సమయమున అధ్యక్షత వహించుటకు సంతసమనియూ, ఎల్లరును ఈసమితికి సహాయపడవలె ననియును హెచ్చరించిరి. తర్వాత సభ్యులలో ఇద్దరికి రజితపతకములు ఇవ్వబడి, సభ జయప్రదముగా ముగింపబడినది.

సెప్టెంబరు 27 తేది

ఇండియా బర్మాలో పత్రికలు వెలువడరాదదు.

భారత పత్రికా నిర్వాహకుల సంఘమువారి తీర్మానము.

భారత పత్రికా నిర్వాహకుల సంఘమువారు అత్యవసర సమావేశమున దిగా క్రింది తీర్మానమును ఏకగ్రీవముగా ఆమోదించిరి:—

"భారతదేశములో పేరు ప్రతిష్టలుగల వివిధ పత్రికల అభిప్రాయములను విమర్శించిన తర్వాత క్రిమినలు లా అమెండుమెంటు బిల్లును వైస్రాయి సర్టిఫైచేసి, పత్రికలపై నిర్బంధమును మరల ప్రయోగించినందున పత్రికానిర్వాహకుల అసమ్మతిని వెల్లడించుటకుగాను భారతదేశమున, బర్మాలో సెప్టెంబరు 27 తేది పత్రిక లేవియు వెలువడరాదదని సభవారు కోరుచున్నారు."

వెంకటగిరి తాలూకా జాబితా.

వందలు వందలు గుటకాయి స్వాహా.

(ఒక విలేఖరి.)

ఈ తాలూకాలోనుండి మహానుభావుడు శ్రీరాఘుస్వామికి ప్రజలు సమర్పించుకొన్న ఆపద మొక్కుల జాబితా నిందుతో బంపుచున్నాను.

(1) మోర్తూరుదక్షిర్కా — పాత రి. యి. వారి కలవులలో కొత్త రి యి. వారు మొక్కుబడి తాలూకా సమర్పించుకొన్నది రు 40/-లు

(2) ఆక్కంపేట కర్ణం ఆపదలలో మొక్కొన్న కొత్త అంటుమామిడితోపు బల్యూరువారికి అమ్మి సమర్పించుకొన్నది రు 500 లు. స్వామి యింకా చాలదంటున్నాడు.

(3) శ్రీపురంవారుగూడ ఆపద మొక్కుక్రింద చెల్లించుకొన్న ముడుపు రు 200 లు.

(4) యాచవరం డిటోవారు ప్రాణాపాయ స్థితిలో ముడుపుగట్టుకొని చెల్లించుకొన్నది రు 800 లు.

(5) 18—9—35 తేది వెంకటగిరి జాతరలో స్వాములవారి నివేదనకు పల్లెలనుండి దూరిన ప్రతికిన పొట్టేళ్ల నికరం జాబితా చాకలవాడి లెక్క ప్రకారం 16.

మరా:—ఈలాగే ఈ శిలామానుష విగ్రహుడైన శ్రీరాఘవస్వామి ప్రజలనుండి దోచుకుంటున్నాడు. కలికాలంలోని ప్రజలు ఆపదల్లో చిక్కుని గత్యంతరంలేక భగవంతుడు కలలో కోరినంత సమర్పించుకోక తప్పుతుందా? గ్రామలవారిగా ప్రజలనుండి గుడికి చేరిన మొత్తాల నికరంజాబితా పూజారి తయారుచేస్తున్నాడు. త్వరలోనే పంపుతుంటాం. ఈ శ్రీరాఘవస్వామిగుడి ఈ తాలూకానుండి ఊడదీసి మరొకచోట కట్టించి పుణ్యం కట్టుకొనే వేదాంతులెవరైనా ఉంటే ప్రజలు సంతోషిస్తారు.

అసెంబ్లీలో రైతుపక్షము

—:—

రంగాగారు కార్యదర్శి.

అసెంబ్లీ సభ్యులు 26 మందిచేరి, అసెంబ్లీలోపలను అసెంబ్లీవెలుపల రైతులకొరకు పాటుబడుటకు నిశ్చయించిరి. వీరి కధ్యక్షులు అబ్దుల్ మాటిన చౌదరిగారు, ఉపాధ్యక్షులు సర్దారు మంగళసింగుగారు, ప్రొఫెసరు ఎన్. జి. రంగాగారు కార్యదర్శి.



డోంగ్రేగారి బాలామృతము బలహీనమైన బిడ్డలకు పుష్టియును, బలమును, ఆరోగ్యము, నిచ్చును. అన్నిస్థలములందు దొరకును.

ప్రొప్రయిటరు:— కె. టి. డాంగర్ అండ్ కో. గిర్గాం-బొంబె.

లకోటా ప్రశ్నలు.

ప్రత్యక్ష నిదర్శనం.

మీ సీల్డ కవరులోని అయిదు ప్రశ్నలకు ఫలితములు దేవీ మహిమచే వ్రాసి సీల్డకవరు సహా పంపుటకు రు 1—5—0. సం॥ ఫలితం నెలలవారీ రు1-8-0. గ్రహపీడా నివారణయంత్రం రు 8-5-0

శ్రీ సరస్వతీ జోతిషాలయం.

సేమాని సోమేశంకర్మ దేవాలయంవీధి, కాకినాడ

సుశీలాదిసుగంధతైలము

తలమెరుగునకు వుపయోగించుకొన్న పార్శ్వపు తలనొప్పి కండ్లమంటలు చిరకాలమునుండి బాధించు తలనొప్పులను నివారించి వెంట్రుకలను కుచ్చులవలె పెంచును.

4 ఔన్సుల సీసా రు .0_8_0.

తిమిరభాస్కరాంజనము

కండ్లకు కాటుకగా నుపయోగించిన మసకలు రేచీకటి, తిమిరములు, నీరుకాచుట (క్యాటరాక్టు) మాపు వకటి రెండుగా కనుపడుట మొదలగు చూపునకు సంబంధించిన కంటి వ్యాధులను పోగొట్టును.

విశ్వనాధ ఆయుర్వేద వైద్యశాల,

హెడ్డాఫీసు | బ్రాంచి
కోవూరు. | ట్రంకురోడ్డు, నెల్లూరు.

షోగర్త.

మాది పిల్లలు పెద్దలు పలువురు గల పెద్ద కుటుంబము. మాకుటుంబమున సందరము

కొండిన్యగారి

సుఖవిరేచన తైలము

నుపయోగించితిమి. దానిగుణము మోఘము దానిపేరు సార్థకము. అది చల్లగా చక్కగా పనిచేయును. ఎల్ల కుటుంబములకును విశేషించి పిల్లలపిల్లల కుటుంబములకు ఆరోగ్యమును నిలుపుకొనుట కవి కొంగుగట్టిన బంగారము.

గన్నవరపు సుబ్బరామయ్య,

సంపాదకుడు, "భారతి" మద్రాసు.

సీసా 1-కి రు 0-4-0.

తపాలాఖర్చు ప్రత్యేకము.

కౌండిన్య డిపో,

కృష్ణాపురం - కోడంబాకంపోస్టు, మద్రాసు.

గౌనియాధాతుపుష్టిమాత్రలు

బలకర ఔషధములలో మిక్కిలి శ్రేష్టమైనది. అమోఘ వీర్యములగు మూలికలచేతను, లోహములచేతను ప్రశస్తములైన ఓషధికతులచేతను తయారు చేయబడిన ఔషధరాజము. ఇయ్యది రక్తమును వృద్ధిపరచి నరములకు పటుత్వమునిచ్చును. రతియందు శీఘ్రస్కలనమును మాన్పును. పలుచబడిన ఇంద్రియమును గట్టిపరచుటలో దీనికి సాటియైనది మరియొకటిలేదు. ధాతుపుష్టి కల్గించును. దీనిని సేవించిన పురుషులకు ఆనందమును స్త్రీలకు ప్రీతియును కలుగును. నీర్యస్తంభనమునకు పురుషులు ఉదయము సాయంత్రము భోజనమునకు ముందు ఒక్కొక్క మాత్రను సేవించిన జనల అద్భుత చేయును. 6 మాత్రలుగల సీసా 1—4—0.

సయ్యద్ గౌస్ మొహియుద్దీన్ ఖాదర్,

యూనానీ మెడికల్ హాలు, నెల్లూరు.

పండిత డి. గోపాలాచార్యులువారి

జీవామృతము

ప్రస్తుత కాలములో అలసటచే ఆరోగ్యము చెడి, శుష్కించి, పటుత్వముతప్పి, నరముల దుర్బలత్వముచేతక్కె, శిరోభారము, పిత్తవికారముచే బాధపడుచున్నారు. ఈవ్యాధులు శరీరమునందు నాటుకొనుటకు ముందుగనే వాటినిపారద్రోలవలెను. దీనికి జీవామృతమొక్కటే శరణ్యము. అది అతి త్వరితముగ రక్తమును వృద్ధిచేసి, నరములను బలపరచి, నష్టమయిన జవసత్వమంతయు కలుగజేసి, నూతనశక్తి ఉల్లాసము కల్గించి, సంపూర్ణారోగ్యవంతులుగ చేయును.

ప్రతిషాపులో దొరకును: పెద్ద సీసా రు 3— 4—0.
చిన్న సీసా రు 1—12—0.

తయారు చేయువారు: ఆయుర్వేదాశ్రమము

పోస్టుబాక్సు నెం 287, మద్రాసు.

ఇటలీ - అబిస్సీనియా

ఇటలీ- అబిస్సీనియా సంఘర్షణమున శాంతిని స్థాపించుటకై నానాజాతిసమితి కవున్సిలువారు చేయుచున్న ప్రయత్నములంత ఆశాజనకములుగా లేవు. ముస్సోలినీ యేమాత్రమును తన పట్టును సడలించనీయక యీవిషయమున రాజీపద్ధతి లేదని నిశ్చయముగా పలుకుచున్నాడు ఇటలీనియంత పూర్వ చరిత్రమును పరిశీలించినచో నీ అట్టహాసమంతయు వట్టి నాటకమనియు, అతడు యుద్ధమునకు సిద్ధ పడుటలేదనియు కొందరి తలంపు.

కాని మరికొందరు నేటి ఇటలీకి యుద్ధము చేసినైన అధిక దేశార్జన విస్తృతి గావించు టత్యవసరమనియు, అందువలన ముస్సోలినీ ఇంత మూర్ఖముగా ప్రపంచము నంతటితోగూడ అర్థరహితమైన పోరుకు సిద్ధపడుచున్నాడనియు యూహించు చున్నారు. కడకు సమస్త సమాధానపద్ధతులు నిరుపయోగములై ఇటలీ, అబిస్సీనియా దేశములు యుద్ధమునకు తలపడినచో వాని రాజకీయ బలా బలములనుబట్టి జయాపజయములు తెలిసికొనుటకు యూహింపవలసియుండును. అబిస్సీనియా దేశముకూడ ఇటలీ తలంచినంత తేలికగా లొంగిపోవునని కాని, పరాజయము పొందుననిగాని తలంపదగినదిలేదు.

అబిస్సీనియా పూర్వచరిత్ర యెట్టిది? ఇటలీకిని, దానికినిగల పూర్వసంబంధము లెట్టివి? ఈ ఉభయ దేశముల ఆయుధబలసంపద యెట్టిది? ఈవిషయములు తెలిసికొన్నగాని భవిష్యత్తును గురించి యూహించుటకుకూడ వీలుండదు.

పురాతన సామ్రాజ్యము.

అబిస్సీనియా ప్రపంచమునందలి పురాతన సామ్రాజ్యములలో నొక్కటి. కొందరక్కడి కంటెను పురాతనరాజ్యము లేదందురు. ఫిరో వాల కాలమునందే ఇది స్వతంత్రరాజ్యమై యుం డెను. సాలోమన్ రాజునకును, షీబా రాణికిని పుట్టిన మెనెలిక్ ఈ అబిస్సీనియా రాజ్యమును స్థాపించెనందురు. దక్షిణ అరేబియాలోని షీబా దేశపు రాణి మాక్వెడా కాలి కొక వ్యాధిగలిగి బాధపడుచు తన్నివారణమునకై జెరూసలెం రాబోవు సాలోమనును సమీపించినది. దైవానుగ్రహము చేతనే వ్యాధి నిర్ముక్తయైన మాక్వెడాను సాలోమన్‌రాజు మోహించి తన భార్యలలో నొకర్తెను చేసుకొన్నాడు. వారికి జన్మించిన పుత్రుడే అబిస్సీనియా రాజ్యస్థాపకుడైన మెనెలిక్. పదేండ్ల వయస్సున తండ్రి సాలోమన్‌ను దర్శించినపు డాతడా బాలుని మెనెలిక్ అని అని ప్రశ్న వేసెనట. (అనగా ఏమి చెప్పుదువు అని) దానిపై అతడు మెనెలిక్ అయెను తరువాత వారుగూడ అదియొక బిరుదముగా ధరించుకొనుచు వచ్చిరి తండ్రివద్దనుండి వచ్చునపుడు మెనెలిక్ కొనివచ్చిన ధర్మశాస్త్ర పత్రము నేటికిని అబిస్సీ నియాలోని అక్సుంచర్చిలో కానబడుచున్నది. అం తకుముందు అరేబియా చక్రవర్తులకు అబిస్సీనియా అధినివేశముగా నుండెను. మెనెలిక్ కాలమున సామ్రాజ్యపీఠము అబిస్సీనియా పర్వతపీఠములపై కెగిరి వ్రాలినది.

అబిస్సీనియాలోనున్న 5,500,000 జనసంఖ్య లో 8,000,000 మంది మాత్రమే అసలు అబిస్సీనియనులు. వీరందరును క్రయిస్తవులే. వీరు అరేబియా, నీగ్రోజాతులతో ఇచ్చి పుచ్చుకొందురు. వీరు గాక గల్లాలనియు, దనకిలు లనియు మరి రెండు తెగలవారున్నారు. ఇంకను నీగ్రోలు, ఫలాషాలు అనువారు మరికొందరు గలరు. గల్లాలలో కొందరు మహమ్మదీయులు, కొందరు క్రయిస్తవులు. దనకిలులు మహమ్మదీయులే. ఫలాషాలు యూదుసంప్రదాయులు. క్రీ. శ. 330 లో అబిస్సీనియనులు క్రయిస్తవ మతావలంబన మొనర్చిరి. ఈ కాలమున మెనెలిక్ వంశస్థుడేయగు ఎజ్నెనా యనురాజు అబిస్సీనియా నేలుచుండెను ఫ్రుమెంటియస్ యనువానికి మతదీక్ష యొసంగెను. కాని అనూతన మతప్రచార మెంతకాలము నిలకొనలేదు మహమ్మదీయులు ఎదురు తిరిగి రాజును పదభ్రష్టునిచేసిరి కాని వెంటనే మరల క్రైస్తవమతావలంబకమగు ప్రాచీన రాజ వంశము సింహాసనము నాక్రమించుకొనియెను.

అయినను పోర్చుగలురాజు టర్కీపై దండయాత్ర బయలుదేరి అబిస్సీనియనుల సాహాయ్యము కోరినప్పుడు మరల తురకలు ఎదురుతిరిగిరి. టర్కీ ఓడింపబడిన పదేండ్లతరువాత వారు అబిస్సీనియాను ముట్టడించినందున ముఖ్యాధికారులు స్వతంత్రులై ప్రత్యేకరాజ్యములు నిర్మించుకొనిరి. అంతటితో అబిస్సీనియాసామ్రాజ్య మస్తమింపవలసి యుండెను గాని,ఇంతలో కాసియా హెయిలూ అనువాడు కాగియక్ రాజకుమార్తెను పెండ్లాడి చక్రవర్తిపై దండెత్తి, గెల్చి, అబిస్సీనియా సామ్రాజ్యము నుద్ధరించి రెండవ థియోడారు అను పేరుతో పాలించెను,

ఈతని కాలముననే ఆధునిక అబిస్సీనియా చరిత్ర ప్రారంభమైనది. ఆ కాలముననే అబిస్సీనియా యూరపుతో సంబంధ బాంధవ్యము లేర్ప రచుకొన్నది.

థియోడారు అత్యాచారములవల్ల అనేకమంది బ్రిటిష్‌వారు నిర్బంధింపబడినందున 1867 లో జనరల్ నేపియర్ అను బ్రిటిష్ సేనాని మాగ్దలాను ముట్టడించెను. అపుడు థియోడారు అపజయము కలుగునని వెఱచి ఆత్మహత్య చేసికొనెను.

అతనితరువాత జోహానెస్ అనువాడు రాజధానిని అడోవాకు మార్చెను గాని అప్పుడు అంతర్దేశీయమగు నొక యుద్ధములో జోహానెస్ మరణించినందున తరుణమునకై కనిపెట్టియున్న మెనెలిక్ సింహాసనము నాక్రమించుకొని అబిస్సీనియాను మరల ఏకచ్ఛత్రము క్రిందికి కొనివచ్చెను.


ఈతని కాలముననే ఇటలీవారు ఆఫ్రికాలో అధినివేశ స్థాపనకు ప్రయత్నములు సాగించిరి. వారు అసాబ్, మెస్సావాలు చాలక, కిరక్ అస్మారాలుకూడ ఆక్రమింప జూచిరి. దాని కబిస్సీనియనులు నిరాకరించినందున అడోవావద్ద ఇటలీ, అబిస్సీనియనులు యుద్ధముచేసిరి ఇటాలియనులా యుద్ధమున నోడిపోయిరి. 1913 వరకు తైతూ అను అతనిరాణి సహకారముతో మెనెలిక్ అబిస్సీనియాను పాలించెను. తరువాత అతని మనుమడు లిజ్‌జాను రాజుమారుడు సింహాసనమునకు వచ్చెను గాని అతాబంధువయగు రాణి ప్రోత్సాహమువలన రాస్‌టఫారి, నేటి అబిస్సీనియారాజు అతని బంధించి చెరలోనుంచెను. తరువాత మెనిలిక్ మూడవ కూతురు సింహాసనమెక్కెను. రాస్ టఫారి ఆమెకు రీజెంటుగానుండెను. రాజుమారి జ్యూడిటుకును, రాస్‌టఫారికిని ఆదర్శములలో విభిన్నత ఏర్పడెను. దానితో రెండుపక్షములకు అంతఃకలహము లేర్పడెను.

రాస్‌టఫారి యూరపు ఖండమునం దంతటను ప్రచారముచేసి, అబిస్సీనియాను జాతిసమితిలో సభ్యురాలినిగా నొనర్చి ప్రాచీన గౌరవము నాపాదించెను.

ప్రాతమంత్రులను వెడలగొట్టి, ప్రతిక్షకినాయకుల బంధించి, రాణి ముదుసలియేగాక, వ్యాధిపీడితయైనందున నియంతయై అబిస్సీనియాను రాస్‌ టఫారి పాలింపసాగెను. 1930 లో రాణి మర

(దీనికొరకు 11-వ పేజీ1-వ కాలం చూడుడు.)

1935 ఫోర్డు V. 8 కారులు—ట్రక్కులు



నవీన పద్ధతులతో అమర్చబడి, తక్కువ ఖర్చుతో పరుగెత్తు ఫోర్డు V. 8. మోటారు కారులనుకొని లాభము పొందుడు.

నెల్లూరు ఏజెంట్లు:—ఎ. రాఘవయ్య అండ్ సన్స్,

ట్రంకు రోడ్డు, నెల్లూరు.

ఆంధ్రదేశమందు నాడీపరీక్షయందు ప్రఖ్యాతియు, స్వర్ణపతక బహుమానములను బడసిన

డాక్టర్. సి. ఎ. కె. చార్యగారి



ధాతుబల:—ఇంద్రియ పటుత్వమును, మంచి ఉత్సాహశక్తిని కలిగించును.
6 ఔన్సుల సీసా రు 1—8—0.

తాపగజ:— సర్వ జ్వరములను త్వరలో కుదుర్చుటయందు అమూల్యమైనది. (రిజిష్టర్డు)
80 మాత్రలసీసా రు 1—4—0.

శూల గజకేసరి:—దీర్ఘములగు కడుపునొప్పి వ్యాధులచే కృషించువారలకు త్వరలో ఆరోగ్యమును చేకూర్చునది. (రిజిష్టర్డు)
80 మాత్రల సీసా రు 2—12—0

డి. తిరుమల ఆయుర్వేదిక్ ఫార్మసి,

చిలకపాడు, ముద్దులూరుపోస్టు, గుంటూరుజిల్లా.

నేషనల్ ఇండియల్ లైఫ్ యిన్సూరెన్సు కంపెనీ, (లిమిటెడ్)

ఈ కంపెనీవారి "ఆటోమాటిక్ ప్రొటెక్షన్" సిస్టము వలన లాప్సైపోబడిన అనేక పాలసీలవలన లాభమును భీమాచేసిన ప్రాణిగాని లేక అతని కుటుంబమ్ములుగాని పొందియున్నారు.

లాప్సుఅయిన పాలసీలలో 1934 లో చెల్లించిన మరణ క్లెయిములు

(ఆటోమాటిక్ పద్ధతివలన రక్షించబడినవి)

పాలసీ నెంబరు.	భీమాచేయబడిన ప్రాణి.	అడ్రసు	మరణించిన తేది.	ప్రీమియంలు చెల్లింపని తేదీ.
16982 W	సీతారామ గణేష్ అరల్‌కర్	పోస్టుమెన్ పోస్టాఫీసు, మాపరగోవా	22-4-31	30-8-30.
4897	టి. ఎ. అర్జునరాజ	రాజపాలయం రామ్నాడు జిల్లా	28-1-33	18-7-29.
10555M.E.	యం. ఎ. డుక్‌టాక్ కట్	టీచరు, కొత్త ఇంగ్లీషుబడి అగ్రాజిల్లా రత్నగిరి.	18-9-33	15-8-31
624 M.E.	బి. సమాచార్	దేవాంగపేట ఆయిల్ మిల్లు కోయంబత్తూరు	29-1-34	14-1-31
5632 W.L.	యి.కవాష్జి మోడి	షాక్ బిల్డింగు, నోవా లయాటాంకు, బాంబే నెం. 1.	14-8-34	14-1-32

1011 సుల్తానుబజారు, హైదరాబాదు. టి. వి. రాఘవయ్య, సెక్రెటరి.

మద్రాసు రాజధాని (స్వదేశీ సంస్థానములుచేరి)
334, తంబుచెట్టివీధి, పోస్టుబాక్సు నెం 150, మద్రాసు.

పెదపవని ఎస్టేటు

(ఎ. శ్రీరామమూర్తిగారు.)

కొమ్మిశివాలయ శిథిలము: రైతుల కష్టములు.

ఈ ఎస్టేటుకు చెందిన కొమ్మిలో శివాలయ మొకటి కలదు. ఆ శివాలయ మంతయు శిథిలమై, యిప్పటికి షుమారు 20 సంవత్సరముల నుండియు, ఉత్సవాది కార్య క్రమములు జరుగకపోవుటయే గాక, స్వామివారి మక్తాలు సం॥ 1-కి రు 25 0-0 లు ధనమును, 12 తూములు ధాన్యమును వచ్చుచుండ అదియంతయు రాజాగారే దిగమ్రింగుచు, శిథిలమైపోవు శివాలయము వ కనైనను చూడక పోవుట చాలా అన్యాయము. దుష్టశిక్షణ మొనర్చు అపమార్తసొత్తే కబళించు జమీందారులు సామాన్యపు ప్రజలనిక నెంత పీల్చిపిప్పిచేయుచురో తెలుపకయే తెల్లమగుచున్నది స్వామివారి దేవాల యము శిథిలమగుట గ్రామమున కరిష్ట మని రైతులెన్నియో మార్లు జమీందా రుని యొద్ద మొఱలిడిరను వారిమొఱ లన్నియు, అరణ్యరోదనములైనవి. తిరుగ యీశివాలమెప్పుడు బాగుపడునో యీ గ్రామమెట్లభి వృద్ధినొందునాయని ప్రజ లందరు విచారపడుచున్నారు.

చెఱువుల - మరమ్మతులు.

గత వారములో యీ ఎస్టేటులోగల చెరువులన్నియు తనిఖీజేసితిని? పోయిన సంవత్సరము నానేకపర్యాయములు, చెరు వుల మరమ్మతులను గురించి గగ్గోలు పెట్టగ రు 4000, 5000, 6000, లు డివులు వచ్చు చెర్వులకు 10 సంవత్సర ములనుండియు యెఱుగని చెఱ్వులకు 200, 3 0, 400, లు ఖర్చు పెట్టి మరమ్మతులు చేయించిన, యీ స్వల్ప మొత్తములతో, తూములుబాగు పడునో చెఱువుకట్టలబారియలేబాగుపడు నో లేక కట్టలేబాగుపడునో చదువరులే యూహించుకొనుగాక. ప్రజోప కారార్థ మగు పనులుచేయించితిమని పత్రికా ముఖమున వెల్లడించుటకే యిట్లొనర్చిరి కాని రైతుహితమున కెట్లగును? యిదివ రలోస్వతి త్రి పత్రికాముఖమున జమీం రైతును పేరుతో నెవరోయొక వ్యాస మును ప్రకటించుచు, చెర్వులు, పటిన కాల్వలు మున్నగునవి బాగుగ నేయున్న వనియు యీ యెస్టేటుసందు య 1 కి రు 20-0-0 లు శిస్తులు లేనిలేదనియు అందు సూచించిరి కాని అందొక్కటియై నను నిక్కపుగుట సున్నయే. ఉప్పుటేటి యందు కలియువాగురు కొమ్మిచెర్వు నకు త్రిప్పినచో సుక్తిబంజరులేకనే పొల ముచక్కగ పండించునుకదా. పండింపక పోయినను, మజరాలిచ్చుటయే మానుకొను జమీందారువారికి సదరువా గును చెఱువునకు మరలించుటయను కష్టమేల?

రాజాగారిబన్ను జట్కా-బండ్లు

జమీందారువారికి పెదపవనినుండి కావలికి బస్సర్వీసుకలదు. ఆ గర్భదరిద్రు లను నిఱుపేదలు కొందరు తుద్భాధకు తాళజాలక పెదపవనినుండి కావలికి బాడుగలు తోలుకొని ఆ సంపాదించు స్వల్ప మొత్తములతోనే తమకుటుంబ పోషణ మొనర్చుకొనుటయు, బాడు గలు లేనిరోజున పస్తుపరుండుటయు కలి గియుండగా, గత అక్టోబరు మాసము నుండి జట్కా-బండ్లవలన తమబస్సుకు రాబడి తగ్గుచుండుటచే, వారికి జమీం దారువారు కలుగజేయు కష్టనష్టము లింతింతయని చెప్ప నలవిగాకున్నవి. కాని అందుకొన్నిటిని మాత్రమే యిందు సూచించుచున్నాను. (1) ఊరికి 1 మైలు దూరముననే బండ్లు నిలుపునట్లాజాపించుట (2) చాకళ్లు, మంగళ్లు, క్షౌరము చేయుట బట్టలుదుకుట మానుకొను నట్లానతిచ్చుట, (3) తమ ఎస్టేటు రైతులెవరైనను జట్కా-లెక్కినచో కఠినముగ మందలించుట మొదలగు దౌర్జన్యము లెన్నియో జరిపించిరి. నిస్సహాయులగు బండ్లవారు ఉప్పుటేటియందు తమ బట్ట లనుతుకు కొనుచుండ స్వర్గమునకువెళ్లి నను వడి యేకులు తప్పవనునట్లు అచ్చ టను దౌర్జన్యములే ఎదుర్కొనుటచే నిస్సహాయులై చేయునదిలేక ఏడ్చుచు నచ్చిరి మునులవలె తుర్రకర్మలే ఎరు గని బండ్లవారలు తమవారిని బండ్లపై నెక్కించుకొని కావలికివచ్చి తుర్రకర్మ లాచరించుకొని పోవుచున్నారు. బాడు గలే జీవనాధారమగు యీ బీదలకు బాడుగలు బొత్తిగా లేకపోవుటచే దిన పస్తులు చచ్చుచున్నారు. ఆహా! యీ జమీందారువారి నిరంకుత్వమున కవధి లేదు కాబోలు. ఏనుగులక్రింగు వెంగళి రాయునికి పీనుగల పిండాకూడనునట్లు అర్చనాది కృత్యములు నొనర్పని యీ జమీందారువారికి బండ్లవాండ్రవనెంత!

రైతు సంఘము, రామిరెడ్డిగారి కష్టము.

ఈ కష్టములు భరింపజాలక యీ ఎస్టేటులో రైతుసంఘ మొకదానిని స్థాపించి తద్వారా వారికుండు కష్టము లను బహిర్గత మొనర్చవలెనని కొంత మంది రైతులు ప్రయత్నించగ, వెంటనే రాజాగారిది తెలిసికొని తమ ఎస్టేటు రైతు నాయకులగు, అప్పారావు, సర సయ్య గార్లను తమకు బోబరచుకొని, రామిరెడ్డిగారి కనేక కష్టములు కలుగ జేయుటయు, వారితోట భూములకు నీరివ్వకపోవుటయు సంభవించినది. జమీందారైతు యువసంఘ సభ్యులును, దేశాభిమానులును, యని పేరువడసిన అప్పారావుగారికే సమర్థతలేకున్న, నిరక్ష రకుక్షులగు యీ సామాన్యపు రైతు లెట్లభివృద్ధి నొందగలరని సంశయించు చున్నాను. ప్రస్తుతము, జిల్లాకాంగ్రెసు మెంబరును, స్వార్థత్యాగియునైన కూసం నరసారెడ్డి వంటివారే మీటింగన్న భయ పడుచుండ, మన ఎస్టేటు నాయకులే మనకు మేలొనర్చెదరని భ్రమించుట మిగుల వెఱ్ఱితనమే కాన ఓ నిర్భాగ్య జమీందారైతు సోదరులారా "ఎవరికి వారే యమునాతీరే యనునట్లు స్వార్థ పూర్తికై నిత్యము క్రొత్త యెత్తులను క్రొత్త స్కీములను తయారు చేసుకొని సుఖజీవన మొనర్చు యీ పెత్తనదారు లెట్లు మీకు సాయపడగలరో మీరే యోచించుకొనుడు? మనమెంత కాల మితరులపై యాధారపడియున్నను, సద్గ తికి మారు దుర్గతియే సంభవించు చున్నది. కాన మీరు బలమును సంపా దింపవలెను, బలము కలిగినప్పుడే నిగ్ర హా ముండవలెను, బలములేని నిగ్రహము నిగ్రహము కానేరదు, అశక్తుల నిగ్రహమ సంభవము, అది సుగుణము కానేరదు. బలమనగా, సంఘబలము, అట్టి సంఘ బలమే మీకు కలిగినయెడల, అట్టి స్వశ క్తియే మీకు కలిగినయెడల, మీరో ర్కెలను సఫలపరచుకొని మీగమ్యస్థా నమును మీరె పొందెదరుగాన, పెద్ద వారని భ్రమించి వారిపై బాధ్యతవిడక మీరే స్వయముగ రైతు సంఘమును స్థాపించి మీకష్టములను తొలగించుకొన వలసిన బాధ్యత మీనెత్తిపైనే యున్న దికాన, రాజాగారికి భీతిల్లక, ధైర్య మూని, ముందడవేసి మీకష్టములను తొలగించుకొనెదరుగా కార్య తత్పరు మని, మిక్కిలి కోరుచున్నాను. లేనిచో మీరు కష్టసాగరమున మునిగి పోగలరని మిమ్మెల్లరను హెచ్చరించుచున్నాను.

నకలు మందులను చూచి మోసపోకుడు.

40 సం॥లుగా ప్రఖ్యాతి గాంచినది. కేవలము బాధసాధని.

అమృతాంజనము



అన్ని నొప్పులకు దివ్యామృతము.

తలనొప్పుల మాన్పును, వాయుపోటులను బాపును పార్శ్వపు నొప్పుల బారదోలును, పోట్ల పోగొట్టును, చెణుకుల ఛేదించును, వాపుల రూపుమాపును. దద్దును తగ్గించును, దురదను తొలగించును.

అమృతాంజనము డిపో,
మద్రాసు, బొంబాయి, కలకత్తా.

అతానశ్చర్య కుష్ఠిరోగ నిర్మూలిని (రిజిష్టర్డు)

గురియు లేదని బుజువు చేయువారికి రు 1000లు బహుమానము. 20 వ శతాబ్దము యొక్క క్రొత్తవింత. 18 రకముల తుష్టులు, బొల్లి సర్వ చర్మవ్యాధులు, యేస్థితిలో ఎంత కాలమునుండి కష్టించియున్నను గ్యారంటుగా బాగుచేయుదుము. వేలకొలది రోగులు బాగుపడిరి. డాక్టర్లు తుష్టులపాలిటి కల్పతరువని సర్టిఫై చేయుచున్నారు.

డాక్టరు వి.యన్. శేషన్ యమ్.బి.హెచ్.,యమ్.డి. చర్మరోగ చికిత్సా నిపుణులు, సేలం, యీ క్రిందివిధముగా వ్రాయుచున్నారు.

"లక్ష్మీ అండు కంపెనీవారి అత్యాశ్చర్య కుష్టురోగ నిర్మూలిని అను ఔషధము నా కుష్టురోగులకు వాడితిని. 30 దినములలో అద్భుతమగు గుణమిచ్చినది. ఆ మందువలన కుష్టురోగము పోయినపిమ్మట రోగి రక్తము పరీక్షచేయగా కుష్టు క్రియలేమియు లేవు లక్ష్మీఅండు కంపెనీవారి మందు యిప్పటికాలపు మందులన్నిటిలోకి మిన్నయని సర్టిఫై చున్నాను."

పూర్తి వివరములపను, మా కోర్లాగునపను యీ చిరునామాకు వ్రాయుడు.

లక్ష్మీ అండు కంపెనీ, (రిజిష్టర్డు)

కుష్ఠిఅండ్ సుఖరోగచికిత్సానిపుణులు.

వాల్తేరు.ఆర్.యస్ పోస్టు.

కడపజిల్లాలో కాంగ్రెసు ప్రచారము.

ఇండ్లూరునందు బహిరంగసభ.

శ్రీయుతులు బి. గోపాలరెడ్డి, గం॥ హనుమారెడ్డి, టి. వీరన్నాయుడుగార్లు తే 12-9-35 మొదలు సిద్ధవటం తాలూకాలో ప్రచారము గావించుచూ రాజంపేట తాలూకా "ఇండ్లూరు" గ్రామంకేగి తే 15-9-35 ది రాత్రి 8 గంటల మొదలు బహిరంగసభ జరుపబడినది. చుట్టుప్రక్కల పల్లెలందలి శ్రీపురుషులు వేయిమందికి పైగా చేరిరి. ప్రప్రథమమున జిల్లాకార్యదర్శి పార్థసారథిగారు చేరి ప్రస్తుతము కాంగ్రెస్ వారు ఎన్నికలలో పాల్గొనువిషయమై క్లుప్తముగా మాట్లాడిరి. అమీదట శ్రీయుత గండవరపు హనుమారెడ్డిగారు కాంగ్రెస్‌వారు ఎందుకుగా ఎన్నికలలో పాల్గొనవలసివచ్చినది మొదలగు విషయములనుగురించి ఒక ఘంటసేపు తన సహజమైన ఫణ్యక్కోటిలో గంభీరోపన్యాసము గావించి సభికుల మహానందపూరితులను గావించిరి. తర్వాత శ్రీయుత బెజవాడ గోపాలరెడ్డిగారు అర్థగంటసేపు కాంగ్రెస్ ఆదేశమునుగురించి చక్కని యుపన్యాసము గావించి సభికుల నానందపరచిరి. శ్రీయుత టి. వీరన్నాయుడుగారు (రాజంపేట డివిజన్ సంఘాధ్యక్షులు) సభను ముగించుచూ ఈ తాలూకాల సభికులపక్షమున శ్రీ రెడ్డిగార్ల సేవనుగురించి ప్రశంసించుచూ కృతజ్ఞతా వందనములర్పించుచూ సభను ముగింపజేసిరి. సభికులు కాంగ్రెస్‌కు జయమగునట్లు జయ జయ ధ్వనులతో శ్రీ నాయకుల క్యాంపునకు సాగనంపిరి

నూతన పతాకస్థాపన

తే 16-9-35 ది ఉదయం కాంగ్రెస్ నాయకులగు శ్రీయుతులు బెజవాడ గోపాలరెడ్డి గండవరపు హనుమారెడ్డి టి. వీరన్నాయుడుగార్లు పెనగలూరునందు కాంగ్రెస్ సందేశమును గురించి ప్రబోధమును గావించుచూ శ్రీ కె॥ వీరభద్రరావుగారి గృహమును నూతనజాతీయ పతాకమును శ్రీ నాయుడుగారిచే స్థాపింపబడెను. ఆమీదట కంభాలగుంట, శింగారెడ్డిపల్లె ఓబిలి, అత్తగారిపల్లె, మందరం, క్రొత్తపల్లె మొదలగు పల్లెలందు ప్రచారము సల్పుచూ మధ్యాహ్నము రాజంపేటలో వంకదారి సత్యన్నారాయణగారి గృహమును చేరిరి. మధ్యాహ్నము 2 గంటలనుండి కోడూరు ప్రాంతములందు ప్రచారమునకు బయలుదేరి వెళ్లిరి ఎచ్చటికివెళ్లినను ప్రజలు కాంగ్రెస్ నాయకులయందలి తమ అపారభక్తి శ్రద్ధలను చూపుటయేగాక కాంగ్రెస్‌కే రాబోవు యెన్నికలలో తమ ఓట్లనిచ్చునట్లు ప్రమాణము చేయుచున్నారు.

ఇట్లు
వంకదారి సత్యన్నారాయణ
రాజంపేట నివాసి

ఉచిత చికిత్స

స్త్రీవ్యాధులకు—గనేరియాకు

స్త్రీ వ్యాధులు, మఖవ్యాధులు, వానివలన గలిగిన కీళ్ళనొప్పులు గండమాలాదులకు పదిసంవత్సరముల అనుభవముపై చికిత్స వ్యాధి ఎంత తీవ్రముగనున్ననుసరే.

వంతెంగి సుబ్రహ్మణ్యశర్మ,
అత్తిలోట నెల్లూరు.

చీకటి ఎస్టేటువారి నైతిక దౌర్బల్యము.

రె. మండేశ్వరశర్మ

ది 18-9-35 తేదీగల జమీను రైతు పత్రికలో చీకటి ఎస్టేటువారి దారుణ చర్యలను గూర్చిన రిపోర్టులను చదివితిమి. ఈ ఎస్టేటువారు రైతులపై చేసిన, కిస్తుకు సంబంధించిన అక్రమపు దావాలను గూర్చి ప్రస్తుతము వివరింప బనిలేదు. ఇదివరలో మామిత్రులు శ్రీ శ్యామసుందర రావుగారు మున్నగువారు రైతులకును, ఎస్టేటువారికిని రాజీనామా చేసివేసితిమని నాతో చెప్పినపుడు నిజముగా జమీందారీ లోకములో రైతుధర్మమును గుర్తించిన నూతనదృక్పథము ప్రవేశించుచున్నదని అనుకొంటిని. కాని అట్టిదసంధియని ఎస్టేటువారి దరిమిలాచర్యవలన తేలినది. ఇందులకున్న అంతగా చింతిల్ల వలసినపనిలేదు.

ఆశ్చర్యకరమైన విషయమేమంటే, సుప్రసిద్ధ రైతు నాయకులను అసిస్టెంటు మేనేజరుగారు సోంపేటకు పిలుచుట నాయకులీమాటను నమ్మి సోంపేట పోయినప్పుడు దొంగపోటుగా వారిపైన గలపూర్వపుడిక్రీని బట్టి అరెస్టుచేయించుట చాలదారుణమైన అధర్మమని చెప్పతీరదు. దీనినిబట్టి యీ ఎస్టేటువారి నైతిక దౌర్బల్యము విదితమగుచున్నది. ఇటీవల బొబ్బిలి రాజాగారు తిరుపతిలో ప్రసంగించుచు, రాజకీయాందోళనాపరుల వలననే జమీందారులకు రైతులకు అనవసర సంఘర్షణలు వృద్ధియగుచున్నవని తెలిపియుండిరి. పై చీకటి ఎస్టేటువారి చర్యను గమనించినపుడు జమీందారుల విచిత్ర నిరంకుశపు చర్యలే ఈ యుద్యమమును క్షణక్షణము ప్రజ్వరింప జేయుటకు సహాయపడుచున్నవని తెలియగలదు. శ్రీ సుప్రసిద్ధచీకటి జమీన్ రైతు సంఘనాయకులగు అచ్చయ్య నాయుడుగారిని, శ్రీ ఖండోరాయిగారిని వారు చూపిన ధర్మదీక్షకై అభినందించుచున్నాము. వీరియొక్క త్యాగమువలన జమీన్ రైతు ఉద్యమమునకు నూతన వికాసము చేకూరునని నమ్ముచున్నాము. పరమేశ్వరుడు వారికి విజయమును చేకూర్చుగాక! ఆంధ్ర ప్రముఖులును, శాసనసభ్యులును, ప్రభుత్వమువారును, ఇట్టి అధర్మకార్యముల పట్ల అవసరమగు చర్యను గైకొందురని విశ్వసించుచున్నాము—

ఇంద్రియసంజీవనీవటి

స్త్రీవాంఛ లేనివారికి, యౌవనముపోయినవారికి, శుక్లనష్టము మొదలగు వ్యాధులచే వీర్యము పల్చనైనవారికి, స్త్రీల, కుసుమవ్యాధులకు వరప్రసాదము వంటిది. పథ్యములేదు అద్భుతమైన గుణమునిచ్చును.

50 మాత్రల సీసా 1 కి రు 1—8—0.

గ్రహణీ మాత్రలు

రక్త, జిగట, అతిసార, కాలగ్రహ కలరా మొదలగు సమస్త విరేచనములకు అమోఘముగా పనిచేయును ఒక మాత్రకే గుణము కనుపించును.

25 మాత్రల సీసా 1 కి రు 0—6—0.

కేటలాగు ఉచితము—ఏజెంట్లు కావలెను.

సత్తి వెంకటరెడ్డి,
ఇంద్రియ సంజీవి డిపో, యేలేటిపాడు,
పెనుగొండపోస్టు, పశ్చిమ గోదావరిజిల్లా

నెల్లూరు మునిసిపాలిటి అజాగ్రత

యిదివరలో వార్డు నెం 21. గొల్లవీధి డోరు నెం 82. ఎదురుగా ఒక పెద్ద గనిగుంటవున్నది. అందులో యిదివరకు 4, 5. పిల్లకాయలు పడి, నిండా గాయములు తగిలినందున్ను— మేమందరమును శ్రీ. చేర్మనువారికి రిపోర్టు చేసుకున్నందులకు శ్రీ చేర్మనువారు స్వంతముగా వచ్చి చూచి పోయినారు. గాని యిప్పటివరకు ఆగుంట పూడిపించలేదు. 28 తేది తెల్లవారి షుమారు 10 గంటలకు కంట్రాక్టర్ మ. అబ్దుల్ ఖాదర్ సాహెబ్ గారు కుమార్తె షుమారు 5 సంవత్సరం వయస్సుగలవాడు. పిల్లకాయలతోకూడా ఆడుకొంటువుండి, ఆగుంటలో పడి, దేహమంతా గాయాలున్ను, ముండ్లున్ను, తగిలినవి నిండాగలబా జరిగినది. సదరు మ. అబ్దుల్ ఖాదర్ సాహెబులవారు మునిసిపాలిటీమీద దావా చేయుటకు ప్రయత్నం చేసి, శ్రీ చేర్మను వారికి తెలిపియున్నారు.

యిట్లు,
—గొల్లవీధి కాపురస్తులు మూలాపేట.

యేలం ప్రకటన

DC IP No 50 of 1932.
IA No 326 of 1934.

చెర్లో శేషారెడ్డి   పిటిషనరు.

పై పుదహరించిన పిటిషనరు కాంపోజిషన్ స్కీములో జతపరచిన B, B1,B2, షెడ్యూల్లో దాఖలా స్థిరాస్తులను 1935 సంగరం అక్టోబరు నెల తే 9 ది పగలు 8 గంటలు మొదలు బహిరంగముగ వేలంలో విక్రయించబడును. వేలం నెల్లూరు అత్తిలోట అగ్రహారములో డోరు 1288 నెంబరుగల స్పెషల్ రిశీవరుయింటివద్దజరుపబడును. యేలంయొక్క నిబంధనలు స్పెషల్ రిశీవరువద్ద కనుగొనవలెను.

చతుర్వేదుల రామచంద్రయ్య,
స్పెషల్ రిశీవరు
నెల్లూరు, 27-9-35.

విచిత్రతర జ్యోతిషము.

జాతకమున్నా—లేకున్నా—"ప్రశ్న" యని వ్రాసి,టైము తేది వ్రాయుడు. 2 ప్రశ్నలకు ప్రశ్న జవాబులు రు. 1. సం॥ ఫలం రు. 1, జీవితచరిత్ర రు 3, శ్రీ మేధా అస్ట్రాలాజికల్సు.
కొత్తగ్రహారం, కాశీ బుగ్గ పోస్టు. (గంజాం)

మదనామృతము.

సమస్త శుక్రదోషముల నివారించి మంచిబలమును, ఉత్సాహమును, వీర్యవృద్ధిని గల్గించును.
డబ్బీ వెల రు. 1—4—0 మాత్రం. 2 డబ్బీలు చాలును.

బ్రాహ్మీ ఆమలక తైలము:—మానసిక, శిరోవ్యాధుల నశింపజేసి నేత్రములకు మిక్కిలి హితమును, బుద్ధికి చురుకుదనమును ప్రసాదించును.
4 ఔన్సుల సీసా రు. 0—12—0 మాత్రం. కేటలాగు ఉచితము.

ప్రజామిత్ర ఆయుర్వేద ఫార్మసి,
చందలూరు, దుద్దుకూరుపోస్టు, గుంటూరు

ది స్టార్ ఆఫ్ ఇండియా

ఇండస్ట్రియల్ అండ్ జనరల్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడు
8, శంబుదాసువీధి, మదరాసు

అభివృద్ధి

చేరినవ్యాపారము	రు.	27,00,000
పూర్తిచేసిన వ్యాపారము ...	,,	20,00,000
దాదాపు ఆస్తులు ...	,,	2,00,000
గవర్నమెంటు హామీలపెట్టుబడి	,,	95,000
చెల్లించిన క్లెయములు (ఇండస్ట్రియల్) స్కీములు.	,,	2,50,000

"కంపెనీ నిర్వహణ చాకచక్యమునకు కంపెనీ వారిని ప్రశంసింపక తప్పదు. ప్రస్తుతపు పాలసీదారులు రాబోవు పాలసీదారులు కంపెనీ పరిస్థితులకు గర్వించవలసిన అవకాశము కలదు" అని ఆక్చ్యుయరీ కె. బి. మాధవగారు ప్రశంసించియున్నారు.

ధారాళమైన కమీషను వేతనముపై పలుకుబడిగల. ఏజంట్లు కావలెను.

యమ్. యస్. ఆర్. ఎ. గుప్త,
మేనేజింగు ఏజంటు.

ది న్యూటాకీ పిక్చర్ పాలస్, నెల్లూరు.

(సౌకర్యమునకు పేరు పొందినహాలు)



6-45 గం॥ రెండాటలు 9-45 గం॥

27-9-35 శుక్రవారం మొదలు

4 దినములు మాత్రమే!

గొప్ప మాట్లాడే ఫిలిం.

జయవాణి సినీటోన్ స్టుడియోవారిచే అత్యద్భుతముగా తయారుచేయబడిన,

దశావతారం

ప్రదర్శింపబడును.

మిస్టర్. యం. యస్. వెల్లప్పన్,

,, యస్. వి. కళ్యాణయ్య,

మిస్. కె. ఆర్. శారదాంబాళ్,

మిస్. యస్. ఆర్. కమలం.

మొదలుగాగల నటీనటకులు దీనిలో పాల్గొనియున్నారు.

☞ సీట్లు అతిసౌకర్యముగా ఏర్పాటుచేయబడును.

త్వరలో:- తెల్గులో మాట్లాడేఫిలిం:—

సత్యహరిశ్చంద్ర:— అద్దంకి, పులిపాటి, కన్నాంబ.

టి. బాబురావు, మేనేజర్. యస్. అహమ్మద్ ఖాన్, ప్రొప్రయిటర్.

ఓం.

హింటాన్ మాత్రలు.

తాంబూలముతోకూడ సేవించిన అజీర్ణము. శీతలము, తలనొప్పి, స్వల్ప జ్వరమును పోగొట్టి నోటికి సువాసన నిచ్చును.

100 మాత్రల శాంపిల్ ప్యాకెట్టు వెల రు 0—2—0.

రాతినార పండ్లపొడి.

ఈపొడి నోటికి సంబంధించిన వ్యాధులను పోగొట్టి పండ్లకు బిగువు. మెఱుగునిచ్చును. ప్యాకెట్టు 1-కి రు 0—1—0

మేహ రాజాంగ తైలము.

ఇది గనేరియా మొదలగు సర్వ మేహవ్యాధులను నిరూలింపజేయును. పథ్యములేదు.

20 రోజుల తైలం సీసా 1-కి రు 1—0—0.

మదన చింతామణి లేహ్యము.

ఇది రక్తశుద్ధి వీర్యవృద్ధికలిగించి స్తంభనశక్తిని హెచ్చించును.

1/4 శేరు సీసా 1-కి రు 0—8—0.

మేహవ్రణసంహారి మైనము.

ఈ మైనమును మేహపుండ్లు, లూట్లు, వాపులు మొదలగువాటికి పైపూతకే వాడవలయును.

డబ్బి 1-కి రు 0—8—0

వీర్యస్తంభన మైనము.

ఈపూతమైనము 5 నిమిషములలో అద్భుతమయిన స్తంభనశక్తినిచ్చును.

1 వరహాయెత్తుమందు డబ్బీ 1-కి రు 1—0—0.

అమృత సంజీవిమాత్రలు.

ఈ మాత్రలు పసిబిడ్డలకుకలుగు సర్వవ్యాధులకు రామబాణమువంటిది.

40 మాత్రలుసీసా 1-కి 0—4—0.

అమృత బిందు.

సకలవిధశిరోవ్యాధులకు ఉపశమనకారి. శాంపిల్ సీసా 1-కి రు 0—2—0

పైనుదహరించిన మందులన్నియు మాయాశ్రమములో కడుజాగ్రత్తగను, శుద్ధిముగను తయారుచేసి ఎల్లరకు ఉపయోగించుటకు తక్కువధరలకే విక్రయించుచున్నాము. మందులువాడు విధానములు మందులవెంట నుండును.

అగస్త్యాశ్రమము.

చిన్నబజారు, నెల్లూరు.

నమ్మకమైన నగల వర్తకులు




గుండాల వెంకటసుబ్బారెడ్డిగారు,

చిన్నబజారు, నెల్లూరు.

బంగారు వెండినగలు విక్రయమునకు సిద్ధముగ నున్నవి. కావలసిన ఆర్డరు ప్రకారం తయారుచేసి యివ్వబడును. విలువగల రత్నములతో నగలు తయారుచేసియివ్వబడును.







నెల్లూరు జిల్లా కోఆపరేటివ్ బ్యాంకింగు యూనియన్‌వారి ప్రకటన.

ఫిక్సెడ్ డిపాజిటు తీసుకొనెదము. సంవత్సరమునకు 100-కి రు 3 లు వడ్డీ ప్రస్తుతము వక సంవత్సరపు డిపాజిట్లకైగొనెదము. ఇతరవివరములు మాయొద్ద కనుగొనవచ్చును.

కోఆపరేటివ్ బ్యాంకి కార్యాలయము, ట్రంకు రోడ్డు, నెల్లూరు. 28—9—35

కె. కృష్ణరావు, కార్యదర్శి.

Printer, Publisher, and Editor—N. Venkatrama Naidu – ZaminRyot Press, Gandhi Chowk, Nellore.